
బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డీఆర్డీఓ



నవతెలంగాణ-తొగుట

ఉపాధి హామీ పనిలో ప్రమాదవశాత్తు మరణించిన కూలీ బ్యాగారి ఉమ్మరాజు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో డీఆర్డీఓ గోపాల్‌రావు పరిశీలించారు. గురువారం జప్తిలింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి ఉమ్మరాజు పార్థీవదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో పరిశీలించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ శ్రీధర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి,నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి,చిలు వేరి మల్లారెడ్డి, చిలువేరి రాంరెడ్డి, కో అప్షన్ సభ్య లు కలీమోద్దీన్, బక్క కనకయ్య,ఏపీఓ కిషన్, ఎఫ్ఏ నీల నర్సింలు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 24 మార్చి 2023

జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి



నవ తెలంగాణ కొమురవెల్లి

బీజేపీ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా చేపట్టిన సీపీఎం జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. గురువారం లెనిన్ నగర్ గ్రామంలో యాత్ర ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లానాయకులు సనాదిభాస్కర్, దాసరి బాలస్వామి, చెక్కపాణి, శ్రీనివాస్, అమరేందర్ ,పోచయ్య పాల్గొన్నారు.

పరిశోధన విభాగం రాష్ట్ర చైర్మన్‌గా రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

యువజన కాంగ్రెస్ పరిశోధన విభాగం తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నియామకమైయ్యారు. గురువారం యువజన కాంగ్రెస్ పరిశోధన విభాగం జాతీయ చైర్మన్ వికాస్ యాదవ్ రాష్ట్ర చైర్మన్‌గా పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ప్రకటించారు.తనపై నమ్మకంతో సహరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్రాధ్యక్షుడు శివసేన రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,జాతీయ నాయకుడు కృష్ణ అల్లవూరు, ఎమ్మెల్సీ జీవన రెడ్డి,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కు రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

భార్యా భర్తల గొడవ.. భర్త ఉరేసుకుని ఆత్మహత్య



నవతెలంగాణ - చేగుంట

భార్యా భర్తలు గొడవపడ్డారు. తీవ్ర మనస్తాపం చెందిన భర్త ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరణ ప్రకారం... చందాయిపేట గ్రామానికి చెందిన తలారి నరేందర్(32) మేస్త్రి పని చేస్తున్నాడు. ఇటీవల అత్తగారి ఊరు పెద్ద శివనూర్‌లో భార్య నాగలక్ష్మితో కలిసి పని చేస్తున్నాడు. కుటుంబ విషయంలో భార్యాభర్తలు గొడవపడ్డారు. తీవ్ర మనస్థాపం చెందిన నరేందర్ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. తలారి మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, శవాన్ని పోస్టుమార్టం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

జప్తిలింగారెడ్డిపల్లిలో ఉపాధిహామీ పనుల్లో అపశృతి

- ట్రాక్టర్ బోల్తా పడి కూలీకి తీవ్ర గాయాలు
- ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి



నవతెలంగాణ-తొగుట

ఉపాధి హామీ పనులలో ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం గ్రామస్థులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఆ గ్రామానికి చెందిన బ్యాగరి ఉమ్మరాజు (32) ఉపాధి హామీ పనుల కోసం వెళ్ళాడు. అనంతరం ట్రాక్టర్ బోల్తాపడిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అక్కడున్న కూలీలు సిద్ది పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మరణించాడు. మృతునికి భార్య సుజాత, పిల్లలు చందన శ్రీ(5), శివ మహేష్ (3) ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ శ్రీధర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి,గాందారి నరేందర్ రెడ్డి,బక్క కనకయ్య,కో అప్షన్ సభ్యులు ఎండి. కలీ మోద్దీన్,ఏపీఓ కిషన్ తదితరులు ఆసుపత్రికి చేరు కొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. జరిగిన సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఘనంగా సిద్దప్ప వరకవి వర్ధంతి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

గోల్కొండ కవి సిద్దప్ప వరకవికి 39వ వర్ధంతిని గురువారం బిసి సంక్షేమ సంఘం నాయకులు ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించారు. హుస్నాబాద్ తహశీల్దార్ గేయా ఉన్నీషా బేగం సిద్దప్ప వరకవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు డిప్యూటీ తహశీల్దార్ సతీష్ కుమార్, హుస్నాబాద్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఉప అధ్యక్షుడు బాషావేని సదానందం, బొల్లి సుధాకర్, ఆడికే రవి కిరణ్, సురేష్,పిట్టల శ్రీనివాస్, సుమ లత, రమాదేవి, అటెండర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

సీఎం కేసీఆర్ గురువారం కరీంనగర్‌లో పర్యటన నేపథ్యంలో హుస్నాబాద్ లో కాంగ్రెస్ నాయకులను హుస్నాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం పర్యటన కోసం కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం సరైన కాదని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల పక్షాన కొట్లాడడమే తప్పు అని ప్రశ్నించారు. అక్రమ అరెస్ట్ లు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెనక్కి తగ్గారని అన్నారు.



సీపీఐ(ఎం)..

జన చైతన్య యాత్ర

- 25న మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో.. • 27న సిద్దిపేట, చేర్యాలలో
- బృంద నాయకులుగా జాన్‌వెస్లీ, ఎస్.వీరయ్య
- యాత్రలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ, రాష్ట్ర కమిటీ సభ్యులు
- మెదక్‌లో 12 గంటలకు మార్కెట్ యార్డ్...
- సంగారెడ్డిలో సాయంత్రం బహిరంగ సభలు
- బస్సు యాత్ర జయప్రదం కోసం కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లు, జీపు జాతాలు
- మూడు జిల్లాలో విస్తృత ప్రచారం, బైక్‌ర్యాలీ, సభలకు జన సమీకరణకు ఏర్పాట్లు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రలు చేపట్టింది. మూడు యాత్రలు రాష్ట్రమంతటా పర్యటించనున్నాయి. ఒకే భాష పేరుతో హింది, సంస్కృతాన్ని రుద్దడం, విద్యలో జ్యోతిష్యాన్ని, సంస్కృతాన్ని పాఠ్యాంశంగా చేర్చడం, ఒకే మతం పేరుతో ఇతర మతాలు, సామాజిక వర్గాలపై దాడులు చేస్తూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదం రెచ్చగొడుతున్నాయి. మరోపక్క కార్పొరేట్లకు లక్షల కోట్ల లాభాలు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారు. పేదల సంక్షేమానికి కోత పెడుతూ ధరల భారాలు మోపుతోంది. మత సామరస్యానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ మోడీ నేతృత్వంలో నియంతృత్వ పాలన కొనసాగుతోంది. కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగడుతూ ప్రజల్ని చైతన్య పరిచేందుకు సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్ర ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడు రోజుల పాటు కొనసాగనుంది.

25న మెదక్, సంగారెడ్డి జిల్లాలో యాత్ర

ఈ నెల 24న నిజామాబాద్ జిల్లాలో సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్ ప్రారంభించనున్నారు. ఆ యాత్రకు బృంద నాయకులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, బృంద సభ్యులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, టి. సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్రాములు, ఎంవీ రమణ, ఎస్‌వీ రమ పాల్గొంటారు. నిజామాబాద్ జిల్లా నుంచి కామారెడ్డి మీదుగా ఈ నెల 25న ఉదయం 10 గంటలకు మెదక్ జిల్లా రామయణంపేటకు బస్సు యాత్ర చేరుకుంటుంది. యాత్రకు సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతం పకలనున్నారు. అక్కడి నుంచి బైక్‌ర్యాలీతో పాటు బస్సు యాత్ర మెదక్‌కు 11 గంటలకు చేరుకుంటుంది. స్థానిక యార్కెట్‌యార్డ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నారు. బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువకులు, మహిళలు, స్కీమ్ వర్కర్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, సీపీఐ(ఎం) సానుభూతి పనులు సభకు తరలిరానున్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత యాత్ర మెదక్ నుంచి బయలుదేరి కొల్చారం, కౌడిపల్లి మీదుగా నర్సాపూర్‌కు చేరుకుంటుంది. టీ బ్రేక్ తర్వాత అక్కడి నుంచి బయలు దేరే యాత్ర సంగారెడ్డిలోకి సాయతంత్రం 4 గంటలకు ప్రవేశిస్తుంది. హత్నూర మండలంలోని దౌల్తాబాద్‌లో యాత్రకు సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి సంగారెడ్డి వరకు వేలాది బైకులతో ర్యాలీ నిర్వహించనున్నారు. సాయంత్రం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం, పాత బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ జరగనుంది. జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) శ్రేణులు తరలిరానున్నారు. సభ అనంతరం కేవల్ కిషన్ భవన్‌లో యాత్ర బృందం భోజనం అనంతరం బస చేస్తుంది. 26న ఉదయం 8.30 సంగారెడ్డి నుంచి యాత్ర బయలుదేరి కంది మండలం మీదుగా శంకరంపల్లి వైపుగా వికారబాద్ జిల్లాలోకి యాత్ర వెళ్లనుంది.

26న సిద్దిపేటకు బస్సు యాత్ర...27న బహిరంగ సభ

అదిలాబాద్ జిల్లాలో ఈ నెల 23న ప్రారంభమయ్యే బస్సు యాత్రకు బృంద నాయకులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గస భ్యులు ఎస్.వీరయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, అడివయ్య, స్కైలాబ్, ఫైళ్ల ఆశయ్య, జగదీశ్, లెల్లెల బాలకృష్ణ సభ్యులుగా ఉన్నారు. ఈ యాత్ర నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలో పర్యటించిన అనంతరం 26న సాయంత్రం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లికి చేరుకుంటది. సీపీఐ(ఎం) శ్రేణులు భారీ ఎత్తున స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీతో సిద్దిపేటకు చేరుకుటుంది. రాత్రి అక్కడ బస చేస్తుంది. 27న మధ్యాహ్నం 11 గంటలకు స్థానిక శివంగార్డెన్‌ల (న్యూ బస్టాండ్) ఎదురుగా బహిరంగ సభ నిర్వహించనున్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత చేర్యాలకు చేరుకునే యాత్ర అక్కడి నుంచి జనగామ జిల్లాకు వెళ్తుంది.

జన చైతన్య యాత్రకు విస్తృత ప్రచారం

సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. యాత్రకు సంబంధించి కరపత్రాలను అన్ని వర్గాల ప్రజలకు చేరేలా పంపిణీ చేశారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలతో పాటు సంక్షేమం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయాలను కరపత్రాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. బస్సు యాత్రకు సంఘీభావం తెలపడంతో పాటు మద్దతు కూడగట్టేందుకు వివిధ ప్రజా సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడి పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మద్దతును కోరుతూ ఆహ్వాన పత్రాలు అందజేశారు. మెదక్ జిల్లాలో నర్సాపూర్, మెదక్ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డిలను సీపీఐఎం జిల్లా మల్లేశంతో పాటు జిల్లా కార్యదర్శివర్గ, కార్యవర్గ సభ్యులు నర్సమ్మ, బసవరాజ్, మహేందర్‌రెడ్డి, ఇతర నాయకులు కలిసి మద్దతు కోరారు. సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావును కలిసి మద్దతు కోరారు. సంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, చంటిక్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి, మాణిక్యరావుతో పాటు మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిసి ఆహ్వానాలు అందజేశారు. యాత్రకు మద్దతు తెలపాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, సాయిలు, బీ.మల్లేశం, కే.రాజయ్య, నర్సింహ్మారెడ్డి, బి.రామచంద్రంతో పాటు జిల్లా కమిటీ సభ్యులు బీఆర్ఎస్ జిల్లా ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా నాయకుల్ని కలిసి మద్దతు కోరారు. పోస్టర్లు విస్తృతంగా వేసి ప్రచారం చేశారు. జీపు జాతాలు నిర్వహించారు. యాత్ర సందర్భంగా భారీ బైక్‌ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించేందుకు మూడు జిల్లా కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి.


మతోన్మాద బీజేపీని ఓడించే వరకు పోరాటం



మతోన్మాద బీజేపీని కేంద్రంలో గద్దె దించే వరకు సీపీఐ(ఎం) పోరాడుతుంది. దేశ వ్యాప్తంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరిచేందుకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలంగాణలో బస్సు యాత్ర చేపట్టాం. సంగారెడ్డి జిల్లాలో బీజేపీ విధానాల్ని వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి మద్దతు లభిస్తుంది. బీఆర్ఎస్‌తో పాటు వివిధ సామాజిక, ఉద్యమ సంఘాలు కూడా మద్దతు తెలుపుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా బస్సు యాత్రను జయప్రదం చేసేందుకు ప్రచార కార్యక్రమాలు చేపట్టాం. దౌల్తాబాద్‌లో ఘన స్వాగతం పలికి అక్కడి నుంచి సంగారెడ్డి వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహిస్తాం. అంబేద్కర్ విగ్రహా సెంటర్‌లో జరిగే సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరుతున్నాం.

– గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి

బీజేపీ విధానాల్ని ఎండగడుతూ చైతన్య యాత్ర



బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాల్ని ఎండగడుతూ చేపట్టిన జన చైతన్య యాత్రకు మంది స్పందన వస్తుంది. మెదక్ జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో ప్రచారం చేశాం. వివిధ వర్గాల ప్రజలు, బీఆర్ఎస్ లాంటి రాజకీయ పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. ధరల పెరుగుదల వల్ల ప్రజలపై భారాలు పడుతున్నాయి. సామాజిక వర్గాలపై దాడులు పెరిగాయి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ బీజేపీ మనువాద ఎజెండాను అమలు చేస్తుంది. వీటిపై ప్రజల్లో విస్తృత చర్చ జరిపేందుకే యాత్ర కొనసాగుతుంది. బీజేపీ తెలంగాణలో విస్తరిస్తే మత, కుల కొట్లాటలు తప్ప అభివృద్ధి, సంక్షేమం ఉండదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అదే జరుగుతుంది. అందుకే బీజేపీ వైఖర్ని సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తూ మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక విధానం కోసం పనిచేస్తుంది.

– ఎ.మల్లేశం, సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి

యాత్ర జయప్రదం కోసం విస్తృత ప్రచారం



యాత్ర జయప్రదం కోసం సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం. 26, 27న జరిగే యాత్ర సందర్భంగా బైక్‌ర్యాలీ, బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు రావాలని కోరుతూ వివిధ రూపాల్లో ప్రచారం చేశాం. బీజేపీ ఆర్థిక విధానాలు కార్పొరేట్లకు మేలు చేస్తున్నాయి. ప్రజలకు భారంగా మారాయి. మరో పక్క మతం పేరిట మతోన్మాదాన్ని రెచ్చగుడుతూ ఇతర మతాలపై దాడులు చేస్తుంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసేందుకు రాజ్యాంగాన్ని కూడా రద్దు చేయబూనుతుంది. ఇలాంటి విషయాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ చైతన్య యాత్ర చేపట్టాం. బీజేపీకి వ్యతిరేకంగా కొనసాగుతున్న పోరాటానికి లౌకిక, ప్రజాస్వామిక శక్తులు, పార్టీలు కలిసి రావాలి.

– ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి

పైలేరియా వ్యాధిగ్రస్తులకు చేయూత

- వైద్యం, పింఛన్ల కోసం ప్రత్యేక సిబ్బంది
- బోధకాల వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ సిద్దిపేట నుంచే నాంది
- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

ఫైలేరియా వ్యాధిగ్రస్తులను బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని చూస్తున్నదని, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు పడుతున్న బాధలు దృష్టిలో పెట్టుకుని ఆసరా ఫించన్లు అందజేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. క్యాంపు కార్యాలయంలో గురువారం రూ.40 లక్షలతో ఫైలేరియా వ్యాధిగ్రస్తుల కోసం రాష్ట్రంలో తొలిసారిగా సిద్దిపేట నుంచి ఉచిత కిట్స్ పంపిణీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు క్యాంపు కార్యాలయం, తన ఇంటికి ఎప్పుడైనా రావచ్చు అని, మీ ఆనందమే నాకు సంతృప్తిగా ఉంటుందని, వైద్యం, ఆసరా పింఛన్లకు సంబంధించిన సమస్యలు గురించి మీకు సేవ చేయడానికి ప్రత్యేక సిబ్బంది ఉన్నారని అన్నారు. వారు మీకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటారని అన్నారు. ఫైలేరియాతో బాధ పడుతున్న వారికి కొంత ఊరట కోసం మందులు, సబ్బులతో కూడిన ప్రత్యేక కిట్లు తయారీ చేసి జిల్లాలో పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 8 వేల 121 మంది పై చిలుకు ఫైలేరియా బాధితులకు ఉచితంగా కిట్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు 3 నెలలకు ఒకసారి మందులు అందిస్తున్నామని, వాటిని వాడుకోవాలని, సిద్దిపేటతో పాటు జిల్లాలోని అన్నిచోట్ల క్లినిక్ ఏర్పాటు చేసి బోధకాల వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించేలా ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంటి వెలుగు బృందాలు మీ వద్దకే వస్తున్నాయని, కంటి వెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, మీ ఆరోగ్యం బాగు చేసేలా, మీ ఆరోగ్యాన్ని నయం చేసేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాలసాయిరాం, డీఎంహెచ్ఓ కాశీనాథ్, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి ఆత్మీయ పలకరింపు

నవతెలంగాణ-నంగునూరు

ఇటీవల నంగునూరు మండలంలో జరిగిన పలువురి వివాహ వేడుకలను పురస్కరించుకుని వారి నివాసాలలో నూతన వధూవరులను రాష్ట్ర మంత్రి హరీశ్ రావు గురువారం ఆత్మీయంగా పలకరించారు. రాంపూర్ గ్రామంలో నంగునూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ కుమారుడు శ్రావణ్ వివాహం, అలాగే పాలమాకుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు సాగర్, దర్గపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకులు రమేశ్ స్వగృహంలో నూతన వధూవరులకు మంత్రి ఆశీస్సులు అందించారు. అనంతరం నంగునూరు మండలం ఘనపూర్ గ్రామ సర్పంచ్ బత్తుల రజిత మామ బత్తుల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వారి స్వగృహంలో కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. మృతికి గల కారణాలను బత్తుల రజిత తిరుపతిని అడిగి తెలుసుకున్నారు.మంత్రి వెంట మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, సోసైటి చైర్మన్ లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక సిద్దిపేట

నవ తెలంగాణ - సిద్దిపేట

మత సామరస్యానికి ప్రతీకగా సిద్దిపేట నిలిచిందని, ఎప్పటిలాగే ఈసారి కూడా సిద్దిపేటలో రంజాన్, శ్రీరామ నవమి పండుగలు సమస్యలు తలెత్తకుండా సామరస్యంగా జరుపుకునేందుకు సహకరించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు కోరారు. క్యాంపు కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీసు కమిషనర్ శ్వేత, సిద్దిపేట ప్రజాప్రతినిధులు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, సిద్దిపేట తంజీమ్ అధ్యక్షుడు జావేద్ లతో కలిసి పండుగలు, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకల పై సమీక్షించారు. అందరూ కలిసిమెలసి ఉండాలన్నారు. రేపటి నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గా, ముస్లిం కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని, వేసవి కాలదృష్ట్యా ఎండల తీవ్రత పెరుగుతున్నదని అందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని ప్రముఖ ఆలయాలలో శ్రీరామ నవమి ఈ నెల 30న వస్తున్న దృష్ట్యా శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించాలని తెలిపారు. సిద్దిపేట శ్రీ సీతా రామచంద్ర స్వామి కల్యాణ ఉత్సవంలో భాగంగా సిద్దిపేట శ్రీరామ కల్యాణోత్సవంలో మున్సిపాలిటీ తరపున పట్టు వస్త్రాలు సమర్పిద్దామని మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత-వేణుగోపాల్ మంత్రి దృష్టికి తేగా అమలయ్యేలా చూడాలని కౌన్సిల్ ఆమోదం తెలపాలని సూచించారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో రంజాన్, శ్రీరామ నవమి సందర్భంగా మసీదులు, ఈద్గాలు, రామాలయాల్లో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు ఉండేలా చూడాలని కోరారు.









రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆప్యాయంగా ఆత్మీయంగా మాట్లాడాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు ప్రజలకు సవివరంగా వివరించాలని, ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య మరింత పెంచాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు దిశానిర్దేశం చేశారు. సిద్దిపేట సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఈసీఐఎల్ సహకారంతో రూ.70 లక్షల విలువైన లాప్రోస్కోపీ, వ్యాక్యుమ్ ను జిల్లా జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈసీఐఎల్ ప్రతినిధి బృందంతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని పలు విభాగాలలో తిరుగుతూ వైద్య సేవలు అందుతున్న తీరుపై రోగులను వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యులతో సమావేశమై మాట్లాడుదారు. జిల్లాలో 99.9 శాతం ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు జరుగుతున్నాయని, వాటిలో 66 శాతం ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు ప్రభుత్వ దవాఖానలో జరిగితే, 33.9 శాతం ప్రయివేటులో జరుగుతున్నాయని మంత్రి వివరించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో సెక్షన్లు ఎక్కువగా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై జిల్లా కలెక్టర్, వైద్య బృందం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రిలో గర్భిణీలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషోర్, ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ తల్లులకు దేశంలో ఎక్కడా లేని విధంగా, ఇంటికి పెద్దన్నలా సీఎం కేసీఆర్ రూ.ఒక లక్షా 116లను పెళ్లి కానుకగా అందిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గ పరిధిలోని 85 మందికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, సిద్దిపేట రూరల్ మండలం మాచాపూర్, సీతారాంపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులకు 34 మందికి అసైన్మెంట్ పట్టా సర్టిఫికేట్లు, నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన 28 మందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. విద్యుత్తు ప్రమాదంలో మృతి చెందిన వారికి భీమా చెక్కులను, అలాగే చిన్నకోడూర్ మండలంలో 66 మంది భూ నిర్వాసితులకు రూ.95 లక్షల చెక్కులను మంత్రి అందజేశారు. సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి , మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు , పా ల సాయిరాం, శ్రీహరి గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవ తెలంగాణ-గజ్వేల్

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించకుండా పేదల మధ్య కొట్లాట పెట్టి చోద్యం చూస్తుందని విమర్శించారు. అనేకమంది నిరుపేదల పేర్లు లేకపోవడం సర్వే ఎంత సక్రమంగా జరిగిందో అర్థం అవుతుందన్నారు. మూడో లిస్టులో పేర్లు లేని వాళ్ళ కూడా డ్రా తీయడం జరిగిందంటే ఎంత మోసపూరితంగా కుట్రపూరితంగా ఎంపిక జరిగిందో అర్థం అవుతుందన్నారు. పది సంవత్సరాల పైబడి పట్టణంలో అద్దెలకు ఉంటూ గజ్వేల్ అభివృద్ధి కోసం పని చేస్తుంటే ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ వెంటనే సానుకూలంగా స్పందించి సమగ్రంగా సర్వే నిర్వహించి అద్దెకు ఉంటున్న వారికి, గుడిసెల్లో నివాసముంటున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



రసాభాసగా తైబజార్ వేలం



నవతెలంగాణ-బెజ్జంకి: ప్రతి యేటా అట్టహసంగా నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల జాతర తైబజార్ వేలం రసాభాసగా మారింది. గురువారం ఆలయ పాలకవర్గ కమిటీ, దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో మండల కేంద్రంలోని స్థానిక బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల అవరణలో తైబజార్ వేలం పాట నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. గతేడాది వేలం పాటలో అవకతవకలు జరిగాయని, ఈఓ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తూ ఆలయ నిధులను విచ్చలవిడిగా ఖర్చుచేస్తున్నారని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేశారు.ఆలయ నిధులు,ఆలయ నూతన కమిటి పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారంపై ఈఓ వివరణివ్వాలని లేని పక్షంలో ఆలయ విధుల నుండి స్వచ్ఛందంగా బదిలీ కావాలని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేయడంతో సుమారు నాలుగు గంటల పాటు ఈఓ, గ్రామస్తుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎట్టకేలకు ఆలయ పాలకవర్గ కమిటి 5 గురు సభ్యులేనని..సర్పంచ్,అర్చకులు శాశ్వత సభ్యులుగా కొనసాగుతారని అధికారికంగా ప్రకటించడంతో వాగ్వాదం సద్దుమణిగింది. ఈ నెల 30 నుండి ఏప్రిల్ 12 వరకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు తైబజార్ వేలం ద్వార రూ.8,72,500 ఆదాయం ఆలయానికి సమకూరిందని ఆలయ చైర్మన్ బండారి రాములు తెలిపారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 24 మార్చి 2023

ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మెన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ సుభాష్ గుప్తా జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో కేక్‌కట్ చేసి శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, న్యాలకల్ జడ్పీటీసీ స్వప్న భాస్కర్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్పా, కేతకీ ఆలయ చైర్మెన్ నీల వెంకటేశం, బిఆర్ఎస్ పార్టీ జహీరా బాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దీన్, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డీ, నర్సింలు యాదవ్, రవీందర్, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కిరణ్, రవి ముదిరాజ్, కేతకీ ఆలయ చైర్మెన్ నీల వెంకటేశం, మాజీ జడ్పీటిసి మనేమ్మా బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ, మాజీ మున్సిపల్ చైర్మెన్ మురళీకృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఉత్సవాలలో ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని సికింద్లపూర్ గ్రామంలో ప్రతీఏటా శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహింస్తుంటారు. కాగా ప్రస్తుతం జరుగుతున్న ఈ ఉత్సవాలకు గురువారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నద న్నారు అనంతరం ప్రజాప్రతినిధులకు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాణిక్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వెంకటయ్య, మాజీ సర్పంచ్లు మాయని శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తత్తర్లు పాల్గొన్నారు.



ఇంటి వద్దకే భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

భద్రాచలం సీతారాముల వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాల కోసం టీఎస్ ఆర్‌టిసి ద్వారా బుక్ చేసుకుంటే.. నేరుగా ఇంటి వద్దకే వచ్చి తలంబ్రాలను అందివ్వనున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. గురువారం కలెక్టర్ టిఎస్ఆర్టిసి ద్వారా భద్రాచల సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం బుక్ చేశారు. తలంబ్రాల కోసం రూ.116తో బుక్ చేసుకుంటే టీఎస్ ఆర్‌టిసి లాజిస్టిక్స్ వారు ఇంటి వద్దకే వచ్చి తలంబ్రాలు అందజేస్తారని, ఈ అవకాశాన్ని జిల్లా వాసులు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంగారెడ్డి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బసవరాజ్ పాల్గొన్నారు.



బంగారం దుకాణం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆద్యా జ్యువెలరీ దుకాణాన్ని ఎమ్మెల్యే మాణిక్యరావు, జడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీరెడ్డి కలసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, న్యాలకల్ జడ్పీటిసి స్వప్న భాస్కర్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్పా, కేతకీ ఆలయ చైర్మెన్ నీల వెంకటేశం, బీఆర్ఎస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దిన్, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డీ, నర్సింలు యాదవ్, రవీందర్, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కిరణ్, రవి ముదిరాజ్, కేతకీ ఆలయ చైర్మెన్ నీల వెంకటేశం, మాజీ జడ్పీటిసి మనేమ్మా బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే వెన్నుముక

నవతెలంగాణ-అమీన్‌పూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే వెన్నుముకగా నిలుస్తున్నారని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మున్సిపల్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూసుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ప్రతీ కార్యకర్త సమాయత్తం కావాలని కోరారు. ఏప్రిల్ 9వ తేదీ ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు నుండి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఘనంగా దుర్గామాత జాతర

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ పట్టణంలోని మంగళపేట్‌లో కొలువుదీరిన దుర్గామాత జాతర గురువారం రోజున ఘనంగా ప్రారంభమైంది. మూడ్రోజులపాటు జరిగే జాతరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర మొదటి రోజైన గురువారం నాడు ఖేడ్ పట్టణ ప్రజలే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఇతర జిల్లాల, గ్రామాల నుంచి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా జాతరలో భాగంగా నేడు కుస్తీ పోటీలు జరగనున్నాయి. భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ..

జాతరకు వచ్చిన భక్తులకు, ప్రజలకు బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త అభిషేక్ సెట్కార్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణఖేల్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జాతరకు వచ్చే భక్తులకు తమ వంతు సేవా కార్యక్రమంలో భాగంగా ఉచిత మజ్జిగ పంపిణీ చేశామన్నారు. .జాతరలో ఉచిత సేవల అందించడంపై భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రంలో గతవారం రోజులుగా నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మొదటి సంవత్సరంలో గురుకుల కళాశాల విద్యార్థులు 23 మంది, జూనియర్ కళాశాల విద్యార్థులు 79 మంది, రెండో సంవత్సర విద్యార్థులు 125 మంది పరీక్షలు రాస్తు న్నట్టు కళాశాల చీఫ్ సూపరిండెంట్, విష్ణువర్ధన్ గురువారం తెలిపారు. పరీక్షల కేంద్రాన్ని డిపార్టమెంట్ ఆఫీసర్, ఓం ప్రకాశ్ పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి
ఆరోగ్య మహిళా కేంద్రాలు

- జిల్లాలో 4 కేంద్రాల ఏర్పాటు
- ఆరోగ్య మహిళా కేంద్రాలలో
- ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా మహిళలకు ఆరోగ్య సేవలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆరోగ్య మహిళా కేంద్రాల'ను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కంటి వెలుగు శిబిరాలు, ఆరోగ్య మహిళా కేంద్రాల నిర్వహణపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తదుపరి పూర్తి ఉచితంగా చికిత్సను అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో నాలుగు ఆరోగ్య మహిళా కేంద్రాలను బిలాల్‌పూర్, ఝరాసంగం, జిన్నారం, ఆర్‌సిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేశామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణ పట్ల విస్తృత ప్రచారం నిర్వహించి, మహిళలందరికీ వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలనిసూచించారు. ప్రాథమిక



డయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్‌లు, పిఐడి, పిసిఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు వంటి అంశాలను ఆరోగ్య కేంద్రంలో పరీక్షించడం జరుగుతుందని, ఈ విషయాన్ని మహిళలకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున మహిళలు ఆరోగ్య కేంద్రాలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ఆరోగ్య మహిళ కేంద్రాలకు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్‌లో పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. అవసరమైన వైద్య చికిత్సల కోసం రిఫరల్ చేసిన కేసులను ఆశా, ఏఎన్ఎంల ద్వారా ఫాలో అప్ చేయాలని సూచించారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలు వచ్చిన వెంటనే లబ్ధిదారులకు వెంట వెంటనే అందజే యాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 55,466 రీడింగ్ గ్లాసులు, 24 వేల ప్రెస్క్రిప్షన్ గ్లాసులను లబ్ధిదారులకు అందజేశామన్నారు. 284 పంచాయతీల్లో, 102 మున్సిపల్ వార్డులలో కంటి వెలుగు శిబిరాలు పూర్తయినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గాయత్రీ దేవి, డాక్టర్ శశాంక్, డాక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-న్యాల్కల్

మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధుల కింద రూ.20 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు పనులకు జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలభివృద్ధి జరుగుతున్నదన్నారు. మండలాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. సర్పంచ్ జ్ఞానేశ్వర్ పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూరు రవీందర్, మాజీ మండల అధ్యక్షులు ముంగి నర్సింహారెడ్డి, సర్పంచ్లు రవి కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, మారుతి యాదవ్, భూమారెడ్డీ, శివ శంకర్ స్వామి, నాయకులు పాండు రంగారావు పాటిల్, జనార్ధన్ రెడ్డి, అనిల్, గోపాల్ రెడ్డీ, ఉమేశ్ పాటిల్, విట్టల్, అనిఫ్, కైరత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



బృందావన్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-జోగిపేట

జోగుపేటలోని బృందావన్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. ఉగాది పండగను పురస్కరించుకొని ఆయన బృందావన్ కాలనీకి వచ్చారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కార్యదర్శి సత్య ప్రకాష్, కాలనీ ఉపాధ్యక్షులు,12 వార్డు కౌన్సిలర్ నాగరాజు, కాలనీ కోశాధికారి రవీందర్, ఉపాధ్యక్షులు నాగరాజులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ పార్కులో సింగిల్ ఫేస్ మోటర్, పార్కులో షెడ్ నిర్మాణం, ఓపెన్ జిమ్, మిషన్ భగీరథ పైప్ లైన్, ఫైర్ స్టేషన్ నుండి కాలనీ వరకు మెయిన్ రోడ్డు సిసి రోడ్డు పనులు చేపట్టాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కాలనీవాసులు చెప్పినా పనులన్నింటినీ అతి త్వరలోనే చేయిస్తానని ఆయన హామీని ఇచ్చారు. మెయిన్ రోడ్డు పైన సిసి రోడ్డు పనులకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే రోడ్డు పనులు జరుగుతాయని, ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు తొందరలోనే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. కాలనీ ప్రజలు ఈ సంవత్సరం అందరూ కలిసిమెలిసి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణంలోని బృందావన్ కాలనీ కి మంచి పేరు ఉందని, ఐక్యంగా ఉంటూ కాలనీ దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.కాలనీ సభ్యులు రాములు, సంతోష్, రాజేందర్ రెడ్డి, దత్తు, కృష్ణ, సత్యానారాయణ, రఘు, లక్ష్మణ్, శర్మ సాయి, రాఘవేందర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

- రేపే దౌల్తాబాద్ వద్ద జిల్లాలోకి ప్రవేశించనున్న యాత్ర.. అక్కడే బహిరంగ సభ
- పెద్ద ఎత్తున పాల్గొనాలని పలువురి నాయకుల పిలుపు

నవతెలంగాణ-హత్నూర్, పటాన్‌చెరు, జహీరాబాద్

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా.. కార్పొరేట్ విధానాలకు వ్యతిరే కంగా, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) తలపెట్టిన జనచైతన్య యాత్ర రేపు(శనివారం) సంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశిస్తున్న దని.. ఈ యాత్రలో కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పలువురు నాయక ులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పలు మండలాల్లో కరపత్రాలు, వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు.

హత్నూర మండలంలోని దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్, జి.సాయిలు ఆధ్వర్యంలో.. పటాన్‌చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల కిర్బీ పరిశ్రమలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య ఆధ్వర్యంలో, జహీరాబాద్‌లో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.రాంచందర్ ఆధ్వ ర్యంలో జన చైతన్య యాత్ర కరపత్రాలు, వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాద్‌లో నేడు(శుక్రవారం) ప్రారంభంకానున్న జన చైతన్య యాత్రలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎంపీ విజయ రాఘవన్ పాల్గొంటారన్నారు. ఈ యాత్ర నిజామాబాద్, కామారెడ్డి,





మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్, హైదరాబాద్ జిల్లాల గుండా ప్రయాణించి మార్చి 29న హైదరా బాదులో ముగుస్తుందన్నారు. ముగింపు సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ హాజరవుతున్నారన్నారు.

కాగా కేంద్ర బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెట్టుతూ ప్రజలపై భారాలను మోపుతున్నదన్నారు. 23 కోట్ల మందిని పేదలుగా చేశారని మండిపడ్డారు. దేశమంటే అంబానీ, ఆదాని సొత్తుగా మార్చేశారని దుయ్యబట్టారు. ఒక్క శాతం ఉన్న బడా కార్పొరేట్ల వద్ద 40 శాతం సంపద పోగు పడింద న్నారు. శతకోటేశ్వర్లు 102 నుండి 166 కు పెరిగారని ఇది మోడీ కార్పొరేట్ విధానాల మూలంగానే జరిగిందన్నారు. మతో న్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా ప్రజలను చీల్చాలని బీజేపీ చూస్తున్నదని, దీనిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క సమస్యను పరిష్కారం చేయలే దన్నారు. ధరలు పెరుగుతున్నాయని, నిరుద్యోగం పెరిగిందని, గిట్టుబాటు ధర లేదని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని మండి పడ్డారు. దేశ సంపదను మొత్తం



కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్తున్నా రన్నారు, లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్నారన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే ఈ చైతన్య యాత్ర, బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. హత్నూర్‌లో నాయకులు కృష్ణ, మండల ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ కిషన్ రావు, సర్పంచ్ ఎల్లయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు మైపాల్, శేఖర్, పటాన్‌చెరులో శ్రీనివాస్, ఏడుకొండలు, నాగప్రసాద్, లక్ష్మణ్, శంకర్ ,సుధాకర్, శ్యాంసుందర్, జహీరాబాద్‌లో బక్కన్న, తుల్జారాం, రాములు, నర్సింలు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ -సదాశివపేట

సదాశివపేట పట్టణ పరిధిలో గల ఎనిమిదో వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ గురువారం పరిశీలించి డాక్టర్లకు మరియు సిబ్బందికి సూచనలు చేశారు. కంటి వెలుగు ఒక గొప్ప కార్యక్రమం అని.. సీఎం కేసీఆర్ ప్రతీ కుటుంబానికి పెద్దకొడుకులా వ్యవహరిస్తున్నాడన్నారు. గ్రామాల్లో అంధత్వ నిర్మూలన కోసం సీఎం కేసీఆర్ కంటి వెలుగును తీసుకువచ్చారని.. కాబట్టి 18 ఏండ్లు నిండి ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా పరీక్షించడమే కాకుండా.. కండ్లద్దాలను కూడా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వడ్ల మహేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, కౌన్సిలర్లు సాతని శ్రీశైలం ,విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్ , మోబిన్ ,గుండు రవి, కోడూరి అంజయ్య పట్టణ అధ్యక్షులు చీర మల్లన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేశం పాల్గొన్నారు.



భగత్‌సింగ్ స్ఫూర్తితో..

కార్పొరేట్ల, మతోన్మాద ప్రభుత్వ విధానాలపై పోరాడాలి

కార్పొరేట్ల, సామ్రాజ్యవాద, మతోన్మాద ప్రభుత్వ విధానాలపై భగత్‌సింగ్ బలిదాన స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు ప్రజాసంఘాల, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పలు మండలాల్లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్థంతి కార్యక్రమాలను నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళ్లర్పించారు.







నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో గల శాండ్విక్ పరిశ్రమవద్ద శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొని.. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి బ్రిటీష్ వారినుండి రాజకీయ స్వాతంత్ర్యం సాధించడం మాత్రమే లక్ష్యం కాకూడదని, భారతదేశంలోని రైతాంగం, శ్రామికులు శ్రమదోపిడీ లేని సమాజం కోసం పోరాడాలని సోషలిస్టు దృక్పదంతో హిందూస్తాన్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి భగత్ సింగ్ జాతీయ ఉద్యమంలో వీరోచిత పాత్ర నిర్వహించా డన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని దేశప్రజల ముందుంచాడన్నారు. శాస్త్రీయ భావజాల వ్యాప్తికి కృషి చేసి.. మార్క్సిస్టు అవగాహనతో ఉద్యమాన్ని ప్రారంభించి అతి చిన్న వయసులో ఉరికంభం ఎక్కిన భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు అమరవీరులని, వీరి త్యాగాలను ప్రేరణగా తీసుకొని కార్పొరేట్ బహుళజాతి సంస్థలు, సామ్రాజ్యవాద శక్తులు భారత ప్రజలపై సాగిస్తున్న అమానుష దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి.పాండురంగా రెడ్డి, ఎమ్. మనోహర్, హెచ్. వెంకట్రావు, ఎ. వీరారావు, ఎస్. త్రిలోచన్ కుమార్, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలోని కిర్బీ, పార్లి ఆగ్రో పరిశ్రమల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య పాల్గొని.. భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విప్లవం దారనే ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. స్వతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర అమోఘమని కమ్యూనిస్టులే మొట్టమొదట స్వతంత్రం కావాలని డిమాండ్ చేశారని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే విప్లవం ఒకటే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో నాగ ప్రసాద్,



ఏడుకొండలు, తలారి శ్రీనివాస్, సుధాకర్, శంకర్, సంతోష్ గౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురులకు అర్పించే నిజమైన నివాళ్లు అని సీఐటీయూ జిల్లా మాజీ కార్యదర్శి ఏ.మాణిక్యం అన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యకతన సంగారెడ్డి కార్యాలయంలో నిర్వహించిన భగతసింగ్, సుఖదేవ్, రాజగురు వర్ధంతి కార్యక్రమంలో.. మాణిక్యం పాల్గొని భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు దేశాన్ని పాలిస్తున్నది కార్పొరేట్ సంస్థల, మతోన్మాద శక్తుల మైత్రి బంధంతో ఏర్పడిన కూటమి అని ఎద్దేవా చేశారు. ఈ కూటమి మతం, ధర్మం ముసుగులో దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు ధారపోస్తున్నదన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లు ప్రాణత్యాగం చేసింది ఇలాంటి దేశ నిర్మాణం కోసం కాదన్నారు. వారి ఆశలు, ఆశయాలు, ఆలోచనలు దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం, ఆ కర్తవ్యం మిగిలే ఉందన్నారు. సీఐటీయూ నాయకులు అశోక్, ప్రవీణ్, రాజేష్, నర్సింలు, దాసు, యాదయ్య, లక్ష్మీనరసింహ, గౌతం, నర్సింలు, మంగళ తదితరులు పాల్గొన్నారు

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో సంజీవ్‌నగర్ వద్ద గల భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఖాజా హర్షదుద్దీన్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం చిరునవ్వుతో ఉరి కంబం ఎక్కిన యువ కిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు విప్లవ జోహార్లను అర్పించారు.



భగత్ సింగ్ కలలు గన్న సమ సమాజ స్థాపన కోసం డివైఎఫ్ఐ కృషి చేస్తున్నదన్నారు. దేశ సమైక్యతను సమగ్రతను కాపాడుకోవడం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నవీన్ కుమార్, షేక్ ఇంతియాజ్, సాయిలు, బుచ్చయ్య జగన్, మహేందర్ రెడ్డి, పుండరీకం పాల్గొన్నారు.

సంజీవ్‌నగర్ వద్దగల భగత్‌సింగ్ విగ్రహానికి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ.. 8 ఏళ్ల మోడీ ప్రభుత్వ హయాంలో దళితులు, బడుగు బలహీన వర్గాలు, ఆదివా సుల పక్షాన మాట్లాడే వారిని అక్రమంగా జైళ్లో నిర్బం ధిస్తూ మతం, కులం పేరుతో ప్రజాస్వామ్య విధ్వంసకర పాలన చేస్తున్నారన్నారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనపై భగం త్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో పోరాడాలన్నారు. జి ల్లా ఉపాధ్యక్షులు, సిద్ధార్థ జిల్లా సహాయ కార్యదర్శి గంజి హర్షిత్, జిల్లా కోశాధికారి ఆర్ శ్రీకాంత్, డివిజన్ నాయకులు పవన్‌కళ్యాణ్, శివసాయి, సురేష్, వరప్రసాద్, వికాంత్, సాయికుమార్, అనిల్, మహేష్ రామకృష్ణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నుంచి బస్టాండ్ వరకు భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ మాట్లా డుతూ.. స్వాతంత్రోద్యమంలో ఉవ్వెత్తున పోరాటాలు చేస్తూ బ్రిటిష్





గుండెల్లో రైలు పరిగెత్తించిన విప్లవ యువ కెరటం భగత్ సింగ్ అన్నారు. నేడు విద్యారంగం, విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలపై భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సతీష్, మనోజ్ కుమార్, శీను, ప్రవీణ్ కుమార్, శివ, సచిన్, కృష్ణ, అరుణ్ ఉన్నారు.

కొండాపూర్ : మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్థంతి సందర్భంగా వారి చిత్రపటాలకు సీఐటీయూ , కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో పూలవ నాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రామచందర్ బాబురావు, రాజయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ.. భగత్‌సింగ్ అతిచిన్న వయ స్సులోనే 'స్వాతంత్రం మా జన్మ హక్కు' అనే నినాదంతో బ్రిటిష్ పరాయి పాలకులను బభారతదేశం నుండి తరిమి ఎకొట్టార న్నారు. నేటి తరం విద్యార్థులు, యువత భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. నాయకులు రామకృష్ణ, నాగేందర్, అనిల్, సత్యం తదితరులు ఉన్నారు.



పెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మెదక్ రూరల్



నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్‌ను, కార్యవర్గాన్ని మెదక్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన ప్రెస్ క్లబ్ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి జర్నలిస్టు కోసం, పట్టణ ప్రజల కోసం కృషి చేస్తానన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగారెడ్డి రాగి అశోక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్

నవతెలంగాణ-నర్సాపూర్



బాలల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో అంగన్వాడి టీచర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బాలల సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి బాలలపై జరుగుతున్న శారీరక మానసిక దాడులను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. బాలల హక్కుల చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం చట్టాలను ప్రవేశపెడుతుంది, తప్ప అమలు చేయడంలో విఫలం చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మదర్, సిడిపిఓ ఏమా భార్గవి ,మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ, అంగన్వాడి టీచర్లు అన్నపూర్ణ, వరలక్ష్మి, తదితరులు ఉన్నారు.

జన చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిజాంపేట

బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం మతసామరస్యం , ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం, సిపిఐఎం అఖిల భారతీయ కమిటీ పిలుపులో భాగంగా మార్చి 17 నుంచి 29 వరకు జన చైతన్య యాత్రలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు బాలమణి నిజాంపేట మండల కేంద్రంలో హమాలీ కార్మికుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు, మేధావులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలన్నారు. మోడీ అమిత్ షాల నేతృత్వంలో కార్పొరేటు కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతున్నారని భారత దేశంలో 23 కోట్ల ప్రజలను పేదలు గా. మర్చున్నారని , దేశమంటే ఆదాని అంబానీల సొత్తుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని డీజిల్ రేట్లు పెట్రోలు వంటనూనెల నిత్యావసర సరుకులను విపరీతంగా పెంచిందని సామాన్యులకు అందుబాటులో లేకుండా చేసిందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు నరసింహులు, ఎల్లము, రాజయ్య కిష్టయ్య అప్సర్, బిక్షపతి, దుర్గేష్ , చిన్న నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-చేగుంట



ఇటీవల నాచారం, నర్సంపల్లి వద్ద జేసీబీ ఢీకొని ప్రాణాలు కోల్పోయిన గ్రామ పంచాయతీ కార్మికుడు మల్లేష్ కుటుంబాన్ని గురువారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్, కార్మికులు పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి కార్మికులందరూ కలిసి రూ,4200 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ చేగుంట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మల్లేశం గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా గత ఆరు సంవత్సరాలుగా విధులు కొనసాగిస్తుండేవాడన్నారు. ఈ నెల 17వ తేదీన నాచారం నర్సంపల్లి దగ్గర జెసిబి ఢీకొని అక్కడే ప్రాణాలు కోల్పోయాడన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కేవలం ప్రకటనకే పరిమితమైందన్నారు. కార్మికుల జీవితాలు ఆగమైనాయని, ఇప్పటికైనా 51 జీవోను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాములు, స్వామి, లక్ష్మీనారాయణ, ఎల్లం, భాగ్యలక్ష్మి, శ్రీను, ప్రభాకర్, రాజు పాల్గొన్నారు.

నేటి ఛలో విద్యుత్ సౌధను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాపన్నపేట



తెలంగాణా విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై శుక్రవారం తలపెట్టిన ఛలో విద్యుత్ సౌధ కార్యక్రమానికి ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రబానప్ప తెలిపారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణకు భారీగా తరలి రావాలని ఆయన కోరారు. 2022 నుంచి విద్యుత్ ఉద్యోగ, కార్మికులకు వేతన సవరణ, ఈపిఎఫ్ టూ జిపిఎఫ్, ఆర్టిజన్ సమస్యలు తదితర అంశాల పరిష్కారం కోసం శుక్రవారం ఉద్యోగ, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

రోడ్డును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని పెద్దమ్మ కాలనీలో ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేశారని బాధితులు గురువారం విలేకరుల ముందు గోడును వెళ్లబోసుకున్నారు. పెద్దమ్మ కాలనీలో నివాసముంటున్న ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేయడమే కాకుండా ఎవరు వెళ్లకుండా గేటు పెట్టి రోడ్డులో షెడ్డులు సైతం నిర్మించాడన్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని కాలనీకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు అనిల్ కుమార్ గౌడ్, నారాయణ గౌడ్, తదితరులు ఉన్నారు.

ఆగని మట్టి అక్రమ రవాణా దందా

హిటాచిని సీజ్‌చేసిన పోలీసులు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండలంలో రోజు రోజుకు మట్టి అక్రమ రవాణా దందా పెరిగిపోతుంది. ప్రతి రోజు రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ దాయానికి గండి కొడుతున్నారు. మండలంలో ఇంత అక్రమ మట్టి దందా కొనసాగుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల ప్రజలు సర్పంచ్‌లు అక్రమ మట్టి రవాణా కాకుండా అడ్డుకుని వాహనాలను పట్టిస్తున్నారు. కానీ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవడంలేదని నాయకులు ఆరోపిస్తున్నారు. గత వారం రోజుల క్రితం మండలంలోని రంగాయిపల్లి శివారు నుంచి కొండాపూర్ శివారులోని పరిశ్రమలకు మట్టిని తరలిస్తుండగా అటవీ అధికారులు మాత్రం మూడు టిప్పర్లను సీజ్ చేసి బారీ జరిమానాను విధించారు. అయినప్పటికి అక్రమ మట్టి వ్యాపారులు మాత్రం దందాను ఆపడంలేదు, తాజాగా



రంగాయిపల్లి శివారులో రాత్రి సమయంలో మట్టిని తరలిస్తున్నటు తెలుసుకున్న గ్రామ ప్రజలు అడ్డుకుని ఒక హిటాచి యంత్రాన్ని పోలీసులకు అప్పగించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి వ్యాపారంపై చర్యలు తీసుకుంటారా లేదా వేచిచూడాల్సిందే.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

సీఎం రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలోని రైతు వేదికలో సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కంటి చూపు మంచిగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యంగా వృద్ధులను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమానికి రూపకల్పన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ దేవ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సాయగౌడ్, శీను నాయక్, ఉప సర్పంచ్ బయ్యన్న, మండల బీఆరెస్ పార్టీ నాయకుడు కొంపల్లి సుభాష్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్ ఎంపీడీవో శ్రీరామ్ ఎంపీఓ ప్రవీణ్, కార్యదర్శి లిఖితలు ఉన్నారు.

స్వయం సహాయక బృందాల అభివృద్ధికి కృషి

రుణాల చెక్కులు అందించిన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల స్వయం సహాయక బృందాల అభివృద్ధికి కృషి చేస్తుందని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. హావేలి ఘనపూర్ మండలం కూచన్ పల్లి గ్రామంలో గురువారం స్వయం సహాయక బృందాలకు సంబంధించిన వడ్డీ లేని రుణాలకు చెందిన వడ్డీ రాయితీ మంజూరు పత్రాలను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఆ గ్రామ మహిళ సంఘాల సభ్యులకు అందజేశారు. స్వయం సహాయక బృందాల మహిళ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 2019, 2020 సంవత్సరాలలో మంజూరైన రుణాలకు సంబంధించిన వడ్డీ రాయితీని ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్సీ తెలిపారు. కూచన్ పల్లి గ్రామానికి 48 గ్రూపులకు రూ.21.72 లక్షల వడ్డీ రాయితీ అందించడం జరిగిందని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ దేవ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సాయా గౌడ్, శీను నాయక్, ఉప సర్పంచ్ బయ్యన్న, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కొంపల్లి సుభాష్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్ ఎంపీడీవో శ్రీరామ్, ఎంపీఓ ప్రవీణ్, ఏపీఎం భాస్కర్, కార్యదర్శి లిఖిత, ఐకేపీ సీసీ శంకరయ్య, తదితరులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : 70 ఏండ్ల చరిత్రలో జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ కేవలం 8 ఏండ్లలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేపట్టినట్టు, ఇంకా చేయాల్సి ఉందని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు పార్టీ అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలు పేర్కొన్నారు. గరువారం మండలంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరైన సందర్భంగా వారు మాట్లాడారు. కొందరు నాయకులు కార్యకర్తలను పట్టించుకోవడంలేదనే కారణంగా కొందరు అసంతృప్తితో ఉన్నారని వార కోసమే ఆత్మీయ సమ్మేళణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. అందరు కలిసిమెలిసి ఉండాలని ఇక్కడి నుంచే తిరిగి కేసీఆర్ పోటీలో ఉంటున్నట్టు, ఎన్నడూ లేని విధంగా లక్ష మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏప్రిల్ 1న మనోహరాబాద్, 4న తూప్రాన్ రూరల్, 5న తూప్రాన్ మున్సిపల్‌లలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్, ఉమ్మడి మండలాల పీఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, తూప్రాన్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గొల్లపల్లి సురెందర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు యంజాల సుధాకర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు పురం రవిముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, సర్పంచ్‌లు నాగభూషణం, పూల అర్జున్, నర్సయ్య, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, నాయకులు మన్నె నాగరాజు, దుర్గారెడ్డి, దండుపల్లి ఉపసర్పంచ్ మహెందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

డ్రైవర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అనిల్ కుమార్



నవతెలంగాణ-నర్సాపూర్

వివిధ వాహనాలు నడిపే డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ సేవ టాక్స్ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని యాదవ సంఘం భవనంలో వివిధ వాహనాలు నడిపే డ్రైవర్లకు గాలి అనిల్ కుమార్ సహకారంతో ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేయించారు. ఈ పత్రాలను డ్రైవర్లకు గాలి అనిల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ డ్రైవర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తను ప్రతి డ్రైవర్ పేరట రెండు లక్ష ఇన్సూరెన్స్ సౌకర్యం చేయించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాకుండా ఇతర రాష్ట్రాల్లోని డ్రైవర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన డ్రైవర్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం డ్రైవర్లకు ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సంపత్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, నర్సింగ్ రావు, లింగం డ్రైవర్లు పాల్గొన్నారు.

పేటలో భగత్ సింగ్ వర్ధంతి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా గురువారం కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ వివోఎల సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సంగమేశ్వర తదితరులు పేటలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్న వయసులోనే స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్‌లు ప్రాణత్యాగం చేశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకారం సంస్థ మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తి అశోక్ శంకర్ సాయిలు శంకర్, అనిల్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తన్న గారి కృష్ణ

నవతెలంగాణ- కొల్చారం



దళితుల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్పష్టతనివ్వాలని టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్నగారి కృష్ణ మాదిగ కోరారు. గురువారం కొల్చారం మండలం సంగాయిపేటలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు చలో ఢిల్లీ కరపత్రాన్ని టిఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపడతామని గతంలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత 9 సంవత్సరాలుగా పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఎస్సీ వర్గీకరణ పై స్పష్టతనివ్వడం లేదన్నారు. ఇప్పటికైనా రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణపై బిల్లు ప్రవేశపెట్టాలని లేకుంటే తెలంగాణలో బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుర్గయ్య, మండల అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు ఏసు, కార్యదర్శి రాజు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు











నవతెలంగాణ-మెదక్ రూరల్

రాత్రి రాత్రికి కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని పీసీసీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు మండిపడ్డారు. మెదక్ జిల్లా కేంద్రమీలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో పీసీసీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు కాంగ్రెసు నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీలో 7 పేపర్లు ఒక్కసారి లీకేజీ అవ్వడం వెనక ప్రభుత్వ హస్తం వుందనిరోపించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లికేజి వ్యహారంలో అసలైన దోషులను అరెస్టులు చేయకుండా ,కాంగ్రెసు నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం, ప్రజాస్వామ్యములో ప్రశ్నించే గొంతును నొక్కడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలన్నారు. చైర్మన్ జనార్ధన్ రెడ్డిని, సభ్యులను అరెస్టు చేసి వనిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లికేజ్ విషయంలో గవర్నర్ స్పందించాలని, న్యాయ నిపుణులతో విచారణ చేపట్టాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెసు నాయకులు శ్యామ్ సుందర్, కౌన్సిలర్ రాజా లింగం, కౌన్సిలర్ నర్సింలు, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్ , లంబు, హైమద్, సూఫీ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

టీఎస్‌పీఎస్సీ పరీక్షా పత్రాల లీకేజిపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన మహ ధర్నాకు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. గురువారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు యేశం నాగరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్‌యాదవ్, నాయకులు ఐలేష్‌యాదవ్‌లను ఉదయం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నిజాంపేట

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టే నిరుద్యోగ నిరసన దీక్షకు పిలుపునివ్వడంతో గురువారం మండల కాంగ్రెస్ నాయకులను నిజాంపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసిపోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దమనకాండ వహిస్తూ పోలీసులచే ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పేపర్ లీకేజీ విషయంలోమంత్రి కేటీఆర్ హస్తం ఉన్నదని విద్యావంతులు నిరుద్యోగులు ఖండిస్తున్నారని పేర్కొన్నారు. దీనికి నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. సిబిసిఐడి చేత విచారణ జరిపించాలని హైకోర్టులో పిటిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి నిరసనగా శాంతియుతంగా నిరసన దీక్షకు బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని. రానున్న 2024లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారుతి, నసీరుద్దీన్, ఆకుల బాలయ్య, వినోద్, నరేందర్, మ్యాదరి రాజు, మెట్టు వెంకటేష్, రాజిరెడ్డి, కాకి రాజయ్య రమావత్ రాజు, భూమా గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి విద్యార్థులకు సంఘీభావం తెలపడానికి వెళుతున్న సందర్భంగా ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ మండల సేవాదళ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్, దుర్గా గౌడ్‌లను అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర పరిస్థితి చూస్తూ ఉంటే పోలీస్ రాజ్యం తలపిస్తుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం ఒక కుటుంబానికే పరిమితమై ప్రజల హక్కులను కాలరాస్తుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పరిపాలన కొనసాగుతుందన్నారు. సీఎం కేసీఆర్ పోలీసులను అడ్డం పెట్టుకొని పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని తిరస్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీలో హస్తమున్న నిందితులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని నిరుద్యోగులకు నష్టపరిహారం చెల్లించి తక్షణం పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు

నవతెలంగాణ-టేక్మాల్

గొంతులను నొక్కాలని చూస్తున్న తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు భరోసా కల్పించడంలో విఫలమైందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మరమేష్ ఆరోపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీఎస్పీఎస్సీ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేసి టేక్మాల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిరుద్యోగ అణచివేత కార్యక్రమాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజాహర్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య,మాజీ ఉప సర్పంచ్ శివ మల్లయ్య, నాయకులు సల్ల అనిల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి బాలే రేపటి పౌరులు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

నేటి బాలలే రేపటి పౌరులని, భారతదేశ అభ్యున్నతిలో పౌరుల పాత్ర కీలకమని ఎంపీపీ సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కంది బాబు అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కందిబాబు ఆధ్వర్యంలో ఎగ్జామ్ పాడ్స్, పెన్నులను ప్రజా ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ సత్యనారాయణ, వైసిపి పోలీస్ రాజులు, కాంప్లెక్స్ హెచ్ఎం రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు లింగం, యాదగిరి, పలువురు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సెర్ఫ్ ఉద్యోగులు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పేస్కేల్ అమలు చేస్తూ జీవోను జారీ చేయడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సెర్ప్ ఉద్యోగుల కల నేటికి నెరవేరిందన్నారు. ఈ జీవోను ఏప్రిల్ నెల నుంచే అమలు చేస్తున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై వారు అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతపై దృష్టి పెట్టడంతోనే రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధితో దేశంలోనే ముందుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, ఏపీఎం పెంటాగౌడ్, నాయకులు మహేందర్, సుధాకర్, సాయిరాంగౌడ్, సీసీలు కృష్ణవేణి, విజయలక్ష్మి, శోభారాణి, వీవోలు తదితరులు పాల్గొన్నారు.

రేపు మహనీయుల జయంతోత్సవ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బెజ్జంకి

ఏప్రిల్ నెలలో నిర్వహించే మహనీయుల జయంతోత్సవ నూతన కమిటీ ఎన్నిక రేపు మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నిర్వహించనున్నట్టు ఏఐఎవైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స్ గురువారం తెలిపారు. మహనీయుల జయంతోత్సవ కమిటీ ఎన్నికకు మండలంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు,అంబేడ్కర్ వాదులు,మేధావులు, యువత హాజరవ్వాలని బాలనర్స్ సూచించారు.

ఈజీఎస్ పనులను పరిశీలించిన ఎంపీడీవో



నవ తెలంగాణ కొండపాక

మండల పరిధిలోని లకుడారం గ్రామంలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను శుక్రవారం రోజున ఎంపీడీవో రాంరెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా కొలతల ప్రకారం పనులు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కందూరి ఐలయ్య పాల్గొన్నారు

గీత కార్మికుడికి తీవ్రగాయాలు..



నవతెలంగాణ కొమురవెల్లి

ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని రసులాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. పచ్చిమడ్ల భానుచందర్ గౌడ్ (23) రోజు మాదిరిగానే వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని స్థానికులు అంబు లెన్సులో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన భానుచందర్ కు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ కోరారు.

దౌల్తాబాద్ ప్రత్యేక అధికారిగా ఎ.మల్లేశం



నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల ప్రత్యేక అధికారిగా మత్స్యశాఖ జిల్లా అధికారి ఎ.మల్లేశం నియమితులయ్యారు. గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



నవ తెలంగాణ మిరు దొడ్డి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మిరదొడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు దేవరాజు ఆధ్వర్యంలో అందజేశారు. కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేశం, సదానందం, స్వామి, రమేష్, కరుణాకర్, నందు, నవీన్, గిరీష్, మహేష్, పలువురు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను అరెస్ట్ చేయడం సరికాదు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

క్యూన్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం సరికాదని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్, బిజెపి నాయకులు మల్లన్న అరెస్టును ఖండిస్తూ విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై ప్రచారం చేస్తున్న మీడియాపై దాడులు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు, కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు



నవతెలంగాణ-బెజ్జంకి

మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు చేపడుతామని ఎస్ఐ ప్రవీణ్ రాజ్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఐ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు వాహన చట్టంపై అవగాహన కల్పించారు. మండలంలోని ఆయా గ్రామాల వాహనాల యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని పట్టుబడితే వాహనాలను సీజ్ చేస్తామని ఎస్ఐ ప్రవీణ్ రాజ్ హెచ్చరించారు.

సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి







సతత్ వికాస్ పురస్కారాలు అందజేత
అవార్డులతో బాధ్యత పెరుగుతుంది

నవ తెలంగాణ మిరు దొడ్డి

అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతాయని ఎంపీపీ సాయిలు, స్పెషల్ ఆఫీసర్ గణేష్ అన్నారు. గ్రామాల అభివృద్ధిలో పోటీ తత్వంతో పని చేయాలని సూచించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్లో భాగంగా వివిధ గ్రామాలకు అవార్డులను అందజేశారు. మండలంలోని 20 గ్రామాలకు గాను 13 గ్రామాలకు వివిధ అంశాల్లో 27 అవార్డులు రావడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీలో అవార్డులు గెలుచుకున్న సర్పంచ్లతోపాటు పంచాయతీ కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ వెంకటయ్య, ఏఎంసి చైర్మన్ సత్యనారాయణ, జెడ్పిటిసి లక్ష్మీ లింగం, ఎంపీడీవో రాజిరెడ్డి, తహసిల్దార్ ఉదయశ్రీ, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు బాల నరసింహులు కిష్టయ్య సత్యనారాయణ , లక్ష్మీ నరసింహారెడ్డి సిద్ధి భారతి భూపతి గౌడ్ ,వంజరి శ్రీనివాస్, సుఖ శంకర్ స్వరూప బుచ్చయ్య ,పుష్ప భాగులు, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని రైతు వేదికలో జాతీయ పంచాయతీ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీల్ నాయక్, ప్రత్యేక అధికారి సీతారాం, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతాత్ వికస్ పురస్కారాలలో భాగంగా చౌటపల్లి గ్రామా సర్పంచ్ గద్దల రమేష్ కు మొదటి బహుమతి అందించారు. రెండవ బహుమతి కేశవాపూర్ సర్పంచ్ బొమ్మగాని రాజేశంకు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, గ్రామైక్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ లకు వివిధ రంగాలలో మండల స్థాయిలో ఉత్తమ అవార్డులను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస అందజేశారు. పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ కు ఉత్తమ మౌలిక సదుపాయాల గ్రామంగా మొదటి స్థానం లో అవార్డు అందజేశారు.నాగారం గ్రామ సర్పంచ్ బత్తుల సునీత శ్రీనివాస్ కు సతత్ వికాస్ పురస్కార్ అవార్డులు సామాజిక సురక్షితం మొదటి స్థానం ,స్నేహపూర్వక విభాగంలో రెండవ స్థానం అవార్డులు అందజేశారు. మాలపల్లి గ్రామపంచాయతీ పచ్చదనం పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ మొదటి బహుమతి ,ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీగా రెండో స్థానం అవార్డులు సర్పంచ్ బత్తుల మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి కల్పనకు అందజేశారు. పలు గ్రామాల సర్పంచులకు ఉత్తమ అవార్డులను అందజేశారు. ఎంపీపీ లగావత్ మానస సుభాష్ ఎంపీడీవో కుమారస్వామి ఎంపీ ఓ సత్యనారాయణ సీనియర్ అసిస్టెంట్ జనగామ రవీందర్రావు, సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ ములుగు

జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 2022-23 సంవత్సరానికిగాను కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ ప్రకటించిన జాతీయ అవార్డు, దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్‌కు ఎంపికైన ఆర్అండ్ఆర్ కాలనీ మామిడియాల గ్రామ పంచాయతీ సర్పంచ్ సెక్రెటరీలను ప్రజా ప్రతినిధులు ములుగు రైతు వేదికలో సన్మానించారు. గ్రామంలో సాధించిన ప్రగతికి గానూ.. పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్లోనే అత్యున్నత పురస్కారమైన 'దీన్ దయాల్ ఉపాధ్యాయ్ సతత్ వికాస్ పురస్కార్' తో ' ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడియాల గ్రామ పంచాయితీ ని భారత ప్రభుత్వం గౌరవించింది. గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకున్న భారత ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. 'దీన్ దయల్ ఉపాధ్యాయ్ సతత్ వికాస్ పురస్కార్' అవార్డు రావడానికి కారణమైన ములుగు మండలం మామిడాల సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ ను, ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్ ఏఎంసీ చైర్మన్ జహంగీర్ , పాక్స్ చైర్మన్ బట్టు అంజి రెడ్డి రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషాష, ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి పలువురు ములుగు రైతు వేదికలో లో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి ఎంపిటిసి లింగారెడ్డి సిమధుసూదన్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్ అంజన్న గౌడ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

నవ తెలంగాణ రాయపోల్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం లేకున్నా సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి, మండల ప్రత్యేక అధికారి ఏడిఏ బాబు నాయక్, ఎంపీడీవో మున్నయ్య వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ముతాలిఫ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మద్దూరు

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పురస్కారాలలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు ఎంపికైన గ్రామ సర్పంచులకు అవార్డులను అందజేశారు. అవార్డుల ఎంపికలో ఎంపీడీవో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల సర్పంచులు అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కావద్దని ఎంపీడీవోను హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి ఎంపీడీవో శ్రీనివాస్ ఏ డి ఏ రాధిక గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు పాల్గొన్నారు

నవ తెలంగాణ-దుబ్బాక

2020-21 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 9 విభాగాల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన దుబ్బాక మండలంలోని 12 గ్రామపంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ కింద "సతత్ వికాస్ పురస్కార్" అవార్డులు వరించాయి.గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,పిఎసిఎస్ చైర్మెన్ శేర్ల కైలాశ్,ఎంపీడీవో భాస్కర శర్మ,తహశీల్దార్ సలీంమియా ల చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రధానం చేశారు.తాళ్లపల్లి-6,రఘోత్తంపల్లి,బొప్పాపూర్- చెరో 3 చొప్పున,రాజక్క పేట, రామక్కపేట, చీకోడు, పోతారెడ్డి పేట, హబ్సిపూర్, పెద్ద గుండవెల్లి గ్రామాలు రెండేసి చొప్పున, చిట్టాపూర్, చిన్న నిజాంపేటలు చెరొక అవార్డులను అందుకున్నాయి. ఈ 12 గ్రామ పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు,పంచాయతీ సెక్రెటరీ లకు శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఎంపీపీ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామ పంచాయతీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు.గుడ్ గవర్నెన్స్ కింద 7 రిజిస్టర్లను సవ్యంగా నిర్వహించిన గ్రామ పంచాయతీలకు ఈ అవార్డులు దక్కాయని వీరిలో తాళ్లపల్లి పంచాయితీ సెక్రటరీ పనితీరు బాగుందని ఎంపీడీవో భాస్కరశర్మ చెప్పారు.మండలంలోని 30 గ్రామాలకు గాను 12 గ్రామాలకు మాత్రమే ఈ అవార్డులు రాగా మిగతా 18 గ్రామాలకు ఒక్క అవార్డు రాకపోవడం గమనార్హం.ఈ 18 గ్రామాలకు చెందిన చెందిన సర్పంచ్లు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్

గ్రామాల అభివృద్ధి, వికాసంతోనే దేశం మరింత అభివృద్ధి పథంలోకి పయనిస్తుందని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక ఎంపీపీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన తొమ్మిది విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని పలు గ్రామపంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్లను ఆయా గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులకు ఎంపీపీ తన చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆరెస ప్రభుత్వ హయాంలోనే గ్రామపంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం సత్వరమే జరుగుతుందని,గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి, ఎంపీడీవో భాస్కర శర్మ తహసిల్దార్ సలీమ్ మియా, పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చంద్రసాగర్, ఎంపీ ఓ నరేందర్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా ఉమ్మడి దుబ్బాక మండల పరిధిలోని (అక్బరుపేట భూంపల్లిలోని పలు గ్రామాలు కలిపి) దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ మండలస్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. దుబ్బాక మండలానికి 7 గ్రామాలకు13 అవార్డులు అందుకోగా...(చీకోడు 3, రఘోత్తంపల్లి 3, రామక్కపేట 2, రాజక్కపేట్ 1,పెద్ద గుండవెల్లి 1,హబ్సిపూర్ 1,బల్వంతపూర్ 1) అక్బరుపేట భూంపల్లి మండలానికి చెందిన పలు గ్రామాలకు 14 అవార్డులు (తాళ్లపల్లి 6,బొప్పాపూర్ 3,చిన్న నిజాంపేట్ 1, పోతరెడ్డి పేట 2,చిట్టాపూర్ 1) ఆయా గ్రామ ఎంపీటీసీలు, సర్పంచులు, సెక్రటరీలకు దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బహుకరించి , శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి, ఎంపీడీవో భాస్కర శర్మ తహసిల్దార్ సలీమ్ మియా, పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చంద్రసాగర్, ఎంపీ ఓ నరేందర్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామపంచాతీలలో సర్పంచ్‌లు చురుగ్గా పాల్గొని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశుభ్రత పాటించడంతోనే మండలంలోని 13 పంచాయతీలకు నేషనల్ అవార్డులు వచ్చాయని, కానీ అవార్డులు రావడంతో సర్పంచ్‌లకు మరింత భాద్యత పెరుగుతుందని మరింత కష్టపడి పనిచేసి అభివృద్ధిని సాధించాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని 13 పంచాయతీలైన కోనాయిపల్లి, రామాయిపల్లి,, లింగారెడ్డిపేట, అగ్రహారం, గౌతోజిగూడ, దండుపల్లి, కొండాపూర్, గౌతోజిగూడ, పోతారం, కూచారం, మనోహరాబాద్, కాళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, పోతారం, కోనాయిపల్లి, రామాయిపల్లి, జీడిపల్లి, కొండాపూర్, గౌతోజిగూడ, లింగారెడ్డిపేటలకు జాతీయ పంచాయత్‌రాజ్ వికాస్ పురస్కార్ అవార్డులు వచ్చాయి. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీతరవిముదిరాజ్ చేతుల మీదుగా సర్పంచ్‌లకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామపంచాయతీలపై ప్రత్యేక దృష్టిని పెట్టి సకాలంలో నిధులను మంజూరు చేయడంతోనే గ్రామాలు అభివృద్ధి చెందినట్టు తెలిపారు. అవార్డులు రావడంతో మరింత బాధ్యత పెరుగుతుందని, బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, ఎంపీవో లక్ష్మినర్సింలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యదర్శులు పాల్గొన్నారు.















భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి









సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి

నవతెలంగాణ-సిద్ధిపేట అర్బన్

'బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలని నూనూగు మీసాల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరకిషోరం అమరజీవి భగత్‌సింగ్ స్ఫూర్తితో నేడు దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేటలోని భగత్ సింగ్ విగ్రహానికి సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ దేశ సంపదను కొల్లగొడుతూ ప్రజలను బానిసలుగా మార్చి ధనమానప్రాణాలను సంపదను దోచుకుపోతున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించి దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చిరుప్రాయంలోనే తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేశారన్నారు. భగత్ సింగ్ కలలుగన్న భారత దేశం నిర్మాణం కావాలంటే కార్పొరేట్, పెట్టుబడిదారీ విధానానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, కొండం సంజీవ్, నవీన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్ ఎల్లయ్య కోరారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రజాసంఘాల కార్యాలయం లో సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ చిన్న వయసులోనే భారత దేశ స్వతంత్రం కొరకు ఉరికంభం ఎక్కిన అమరుడు భగత్ సింగ్ అని అన్నారు. ఆధునిక,సమైక్య భారతదేశాన్ని నిర్మించుకునే కృషికి బీజం వేసినవాడు భగత్‌సింగ్ అని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సందిటి రంగారెడ్డి, సీఐటీయూ నాయకులు మహేందర్ రెడ్డి , లింగం, అబ్జల్, యూసూబ్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక

దేశాన్ని, రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తుల బారి నుంచి రక్షించుకుందామని, ఆధునిక భారత నిర్మాణానికి మనందరం కలిసికట్టుగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సాదిక్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 92 వ వర్ధంతి సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాధిక్ మాట్లాడుతూ,సమైక్య భారత నిర్మాణానికి భగత్ సింగ్ బీజం వేశాడన్నారు.భగత్ సింగ్ పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్,వినీత్,స్వామి,ప్రశాంత్, యాకూబ్ ఉన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి, వర్ధంతులను అధికారికంగా జరపాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ(ఆర్ ఎస్ పి)ఉమ్మడి జిల్లా కార్యదర్శి మన్నె కుమార్ కోరారు. భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఆర్ ఎస్ పి,ఎ ఐ పి ఎస్ యూ, ఆర్వైఎఫ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం 23 ఏళ్ల వయసులోనే ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ కు భారత రత్న గౌరవాన్ని కల్పిస్తూ, భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ ఎస్ పి, ఏ ఐ పి ఎస్ యూ, ఆర్ వై ఎఫ్ జిల్లా నాయకులు కొండ ప్రశాంత్, జోగారి రాజు, ఒగ్గు రమేష్, అప్పాల కృష్ణ, శివ, దరిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల్లో కూరుకపోతున్నాం

- వాడివేడిగా మండల సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-నంగునూరు



ప్రజల, ప్రభుత్వ మెప్పు కోసం చేసిన అభివృద్ధి పనులకు నెలల తరబడి బిల్లులు రాక అప్పుల్లో కూరుకపోతున్నామని మండల ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నంగునూరు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి నెలల కావొస్తున్న ఇప్పటి వరకు ఏ గ్రామంలో బిల్లు రాలేదని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సమావేశం దృష్టికి తీసుక వచ్చారు. ప్రభుత్వ పరిధిలోని పెండింగ్‌లో వుందని ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ సమాధానం ఇచ్చారు. ఇండ్లపైన ప్రమాదకరంగా కరెంట్ తీగలు, వ్యవసాయ బావుల వద్ద వేలాడుతున్న కరెంట్ తీగలున్నాయని పలు మార్లు చెప్పినా అధికారులు స్పందించడం లేదని విద్యుత్ ఏఈ ప్రభాకర్‌ను ప్రజాప్రతినిధులు నిలదీశారు. విద్యుత్ అధికారులు పై స్థాయి సిబ్బంది నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు సమన్వయం లేక కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వాపోయారు. సబ్ స్టేషన్‌లో ఆపరేటర్ నుంచి జేఎల్ఎం వరకు ఇష్టరీతిగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్‌లు నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ పోస్టుల భర్తీ లేక గ్రామపంచాయతీ సిబ్బందితో పనులు చేయిస్తున్నారని వాపోయారు. ఇది రాష్ట్రవ్యాప్త సమస్య అని మండల విద్యాధికారి దేశి రెడ్డి సమాధానమిచ్చారు. అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ లేకపోవడం వల్ల నాసిరకం సరుకులను అంటగడుతున్నారని సభ్యులు సూపర్వైజర్‌ను నిలదీశారు. గ్రామపంచాయతీల్లో ప్రజల నుంచి పన్నులు వసూలు చేసి జమ చేస్తే ఆ డబ్బులు తీయడానికి ఫ్రీజ్ చేసి కరెంట్ బిల్లులకు వాడుకుంటే గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడంలో ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం, పంచాయతీరాజ్, రెవిన్యూ శాఖ, మిషన్ భగీరథ, ఐకేపీ హార్టికల్చర్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రారంభమైన సమ్మక్క సారళమ్మల జాతర

సర్వం సిద్ధం చేసిన ఆలయ కమిటీ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మల జాతర ఉత్సవాలు అశేష భక్తుల మధ్య ప్రారంభమైంది. ప్రతి ఉగాది పండగ మరుసటి రోజు నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు కొనసాగుతాయి. గురువారం వన దేవతలను గద్దెల మీదికి ఎక్కించి, మంగళ వాయిద్యములతో గద్దెల వద్దకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం మండల పరిధిలోని ఉప్పరపల్లి,గోవిందాపూర్, కోనాయపల్లి, గోవిందా పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మధిర గ్రామమైన పోసానుపల్లి, దౌల్తాబాద్ గ్రామాల నుండి ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ఎడ్లబండ్ల ఊరేగింపు, జాతర జరుగుతుంది. భక్తులు నమ్మిన కోరికలు అమ్మవార్లకు బెల్లంతో తూకం ద్వారా భక్తుల కోరిక తీర్చుకుంటారు. ప్రతి సంవత్సరం దూర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా సమ్మక్క సారలమ్మ కళ్యాణ వేడుకల్లో భక్తులు పాల్గొంటారు.

కేసీఆర్ స్కూల్‌లోకి మారిన శాఖా గ్రంథాలయం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో గల శాఖా గ్రంథాలయం కేసీఆర్ స్కూల్ (ప్రభుత్వ ఉన్నత పాఠశాల)లోకి మార్చబడిందని లైబ్రేరియన్ రాజు తెలిపారు. ఇప్పటివరకు పాత గ్రామపంచాయతీ భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని కెసిఆర్ స్కూల్ సముదాయంలోని "పాత ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం"లోనికి మార్చడం జరిగిందన్నారు. ఈ మార్పును పాఠకులు, ప్రజలు గమనించాలన్నారు. స్వంత భవనం నిర్మాణమయ్యేంతవరకు గ్రంథాలయాన్ని కెసిఆర్ స్కూల్‌లోనే కొనసాగిస్తామని లైబ్రేరియన్ రాజు చెప్పారు.

ఎమ్మెల్యే పుట్టినరోజున వేడుకలు



నవతెలంగాణ-చేగుంట

దుబ్బాక శాసన సభ్యులు మాధవనేని రఘు నందన్ రావు జన్మదిన వేడుకలు సందర్భంగా శుక్రవారం చేగుంట మం డలం కర్నాల్ పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుబ్బాకలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలకు హాజరై శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూపాల్, దుబ్బాక కోకన్వీనర్ గోవింద్ కృష్ణ, సర్పంచ్ ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి, దుబ్బాక నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ అరగే ఆంజనేయులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నిజాంపేట హైస్కూల్‌ను సందర్శించిన డీఈఓ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలను గురువారం డీఈవో రాధా కిషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో పాఠశాలను ఎగ్జామ్ సెంటర్‌గా ఎంపిక చేయడం జరిగిందని. ఎగ్జామ్ నేషన్ సెంటర్‌కు సంబంధించి ఫర్నిచర్ ఎలక్ట్రిషన్ మిగతా సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. మన ఊరి మనబడికి సంబంధించి ఎలక్ట్రిషన్ పనులు పూర్తయ్యాయని, మిగతా పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులపై దృష్టి పెట్టి పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీలకంఠ, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల, ఉపాధ్యాయులు మహేందర్, రవీందర్ రెడ్డి, చారి, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

వచ్చే ఎన్నికల్లో 100 సీట్లలో గెలుస్తాం ఎమ్మెల్సీ, మెదక్ జిల్లా పరిశీలకులు ఎగ్గే మల్లేశం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో వందకు పైగా ఎమ్మెల్యే సీట్లు గెలిచి భారత రాష్ట్ర సమితి తిరిగి అధికారం చేపడుతుందని ఎమ్మెల్సీ, మెదక్ జిల్లా ఇన్‌చార్జి ఎగ్గే మల్లేశం అన్నారు. గురువారం పెద్ద శంకరంపేటలోని బాయికాడి పద్మయ ఫంక్షన్ హాల్‌లో పెద్ద శంకరంపేట మండల పరిధిలోని 13 గ్రామాలకు సంబంధించిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై చిన్నచూపు చూస్తుందన్నారు. టీఆర్ఎస్ నాయకుల పై కేంద్ర ప్రభుత్వం ఈడి, ఇన్‌కం టాక్స్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలతో దాడులకు పాల్పడుతుందని ఈ దాడులకు ఎవరు భయపడేది లేదన్నారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు అబద్ధపు మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వెనుకబాటుకు గురిచేయడానికి చూస్తుందన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి ఆదరించి ఆశీర్వదించి టీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, దత్తు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, రైతుబంధు అధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు వేణు గోపాల్ గౌడ్, ఆర్యన్ సంతోష్ కుమార్, పున్నయ్య, మల్లేశం శంకర్ గౌడ్, కొత్తపేట శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట తైబజార్ వేలంపాట



నవతెలంగాణ-చేగుంట

గ్రామపంచాయతీ నిర్ణయించిన ధరల పట్టిక ఆధారంగా తైబజార్ డబ్బులు తీసుకోవాలని సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట గ్రామపంచాయతీ తైబజార్ వేలం పాట సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, అధ్యక్షతన ఈఓ రాణి ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పాలకవర్గం, గ్రామ ప్రజల సమక్షంలో గురువారం వేలం పాట నిర్వహించారు, ఏడుగురు పాల్గొని వేలంపాట వేయగా తలారి సత్యనారాయణ ఈ వేలంపాటను రూ.22.10 లక్షలకు దక్కించుకున్నారు. గత సంవత్సరం సుమారు వేలంపాట రూ.13 లక్షల పై చిలుకు వేలంపాట రాగా ఈ సారి రూ.22.10 లక్షలకు తరారి సత్యనారాయణ ఈ వేలం పాటను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆమోదం మేరకు గ్రామ ప్రజల సమక్షంలో చేగుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో తైబజార్ వేలంపాట నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న మార్కెట్ రేట్ల కంటే ఈసారి పంచాయతీ పాలకవర్గం తీర్మానం మేరకు ధరలు పెంచడం జరిగిందన్నారు. తైబజార్ వేలం పాట దక్కించుకున్న తలారి సత్యనారాయణకు గ్రామపంచాయతీ పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. నియమ నిబంధనలు ఉల్లంఘించినా, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తైబజార్ వేలంపాట రద్దుతో పాటు చర్యలు తీసుకునే పూర్తి బాధ్యత గ్రామపంచాయతీదేనన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనం ప్రకారం గ్రామపంచాయతీలో డబ్బులు చెల్లించి రశీదు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ ముజిబ్, వార్డు సభ్యులు మురాడీ కుమార్, ఎర్ర యాదగిరి, సురేందర్, రైస్ వున్నిస, షబ్బీర్ బేగం, కో ఆప్షన్ సభ్యులు సంద్రుగు రవి, సిబ్బంది తలారి లింగం, అక్కల స్వామి, చిట్టబోయిన శ్రీనివాస్, గ్రామస్తులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-మెదక్ రూరల్

తెలంగాణ గౌడ సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు మెదక్ పట్టణంలోని ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ప్రతాప్ లింగం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కృష్ణ గౌడ్, వెంకట్ గౌడ్, రమణ గౌడ్, మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజుగౌడ్, కార్యదర్శులుగా భరత్ గౌడ్, శేఖర్ గౌడ్, గురుమూర్తి గౌడ్, కిషన్ గౌడ్, అధికార ప్రతినిధిగా మల్లేశం గౌడ్, కృష్ణ గౌడ్, కోశాధికారిగా సత్యనారాయణ గౌడ్, నారాయణ గౌడ్, ప్రచార కార్యదర్శిగా వెంకట్ గౌడ్, రవి గౌడ్, గౌరవ సలహాదారులుగా ఆంజనేయులు గౌడ్, రామకృష్ణ గౌడ్, పృధ్వీరాజ్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా బిక్షపతి గౌడ్, దుర్గం గౌడ్ సిద్ధిరాములు గౌడ్ మనోహర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్ ఆలయ అధ్యక్షుడు కొండ సురేందర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు ఆరేళ్ల జనార్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరసిస్తూ సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో నిర్వహించే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్ కోరారు. మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో గురువారం జనచైతన్య యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ బీజేపీ పాలనలో ప్రభుత్వ ఆస్తులు కార్పోరేట్‌లకు అప్పగించారని, లక్షల కోట్ల ధనాన్ని ప్రజలకు చెందనివ్వకుండా తన అనుయాయులైన కార్పోరేట్లకు అప్పగించారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మోడీ తుంగలో తొక్కి పేద ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ విధానాలను అడుగడుగునా తిప్పి కొట్టాలన్నారు. జన చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 27న సిద్దిపేటలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంగ యాదగిరి, బుడిగం నర్సిరెడ్డి, కుంటి కనకయ్య, కర్రే బాలరాజు, తరిగొప్పుల సిద్దయ్య,పండుగ అంజయ్య, పొన్నమైన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు కాంగ్రెస్ భయపడదు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తే భయపడే పార్టీ కాదని కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, సూర్య వర్మ, అత్తుఇమామ్ అన్నారు. గురువారం టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని సిట్ విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేయడంతో, హైదరాబాద్ తరలి వెళ్తారన్న సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి , స్థానిక పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి పైసా పైసా కూడా పెట్టి కోచింగ్ సెంటర్లకు వెళ్లి నిరుద్యోగులు పరీక్ష రాస్తే, టీఎస్పీఎస్సీకి చెందిన ఉద్యోగులు పేపర్ లీకేజీ చేయడం దారుణం అన్నారు. ఈ లీకేజీల వెనుక స్థానిక మంత్రులు, పలువురి ప్రమేయం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపిస్తే పోలీసులకు చేతకాక ఆరోపించిన వారిపై విచారణకు రమ్మని నోటీసులు ఇవ్వడం దారుణం అన్నారు. ఆరోపించిన వారిపై కాకుండా లీకేజీకి పాల్పడి వారితో సంబంధం ఉన్న వారిని విచారించాలి తప్ప ప్రతిపక్ష నాయకులపై పోలీసుల చేత ప్రయోగాలు చేయించడం ప్రభుత్వానికి తగదన్నారు. లీకేజీకి పాల్పడిన నిందితులను ప్రజా కోర్టులో బహిరంగంగా శిక్షించాలని, నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ ప్రభుత్వానికి నోటిఫికేషన్లు ఇవ్వడం తప్ప పరీక్షలు సజావుగా నిర్వహించిన దాఖలు లేవని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనారిటీ ఉపాధ్యక్షులు కలిముద్దీన్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వహాబ్, జిల్లా జనరల్ సెక్రెటరీ షాబుద్దీన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారినికి అభినందనలు



నవతెలంగాణ-చేర్యాల

హైదరాబాద్‌లోని యూజీడీబీపీడీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి చెందిన విద్యార్థిని తుంగ అనూష హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ లోని బరేలి నగరంలో నిర్వహిస్తున్న 45వ జూనియర్స్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనడం పట్ల సిద్దిపేట జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా కన్వీనర్, వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ రఫత్ ఉమర్, వ్యాయామ ఉపాధ్యాయులు నీలం సన్నీ, రమేష్, ఉపాధ్యాయురాలు కవిత, సర్పంచ్ చీపురు రేఖ విద్యార్థిని అనూషను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో గెలుపొంది గ్రామానికి పేరు తెస్తూ ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమం



నవతెలంగాణ-చేర్యాల

భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ముస్త్యాల, ఆకునూరు గ్రామాలలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ నేతృత్వంలో జరుగుతున్న మతోన్మాద, కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా లౌకిక, ప్రగతిశీల శక్తులు ఏకమై ఉద్యమాలు నిర్మించి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. భగత్ సింగ్ 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడిన గొప్ప వీరుడన్నారు. దేశం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లను నేటి యువత ఆదర్శంగా తీసుకుని పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కార్యవర్గ సభ్యులు కేసిరెడ్డి బాల్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గూడెపు సుదర్శన్, ఏఐటీయూసీ మండల నాయకులు చింతల బాబు, సిద్ధిరాం భద్రయ్య, అవధూత చంద్రశేఖర్, సురేందర్, కిష్టయ్య పాల్గొన్నారు.

హుస్నాబాద్ లో పంచాంగ పుస్తక ఆవిష్కరణ



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి హేమలత ఆధ్వర్యంలో గురువారం పంచాంగ పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి హేమలత మాట్లాడుతూ ఉగాది పండుగ రోజున పంచాంగం వినాలని మన పూర్వీకుల నుండి వచ్చిన ఆచారమని అన్నారు. పంచాంగం వినడం వలన సర్వ శుభాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలోమహాసభ సంఘం అధ్యక్షుడు కాసం నవీన్ ,రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ ,వ్యవస్థాపద్యక్షులు ఐతరత్నాకర్, హుస్నాబాద్ సంఘ అధ్యక్షుడు గౌరిశెట్టి సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి తనుకు ఆంజనేయులు, జిల్లా పిఆర్ఓ సంధ్యారాణి, మహిళా అధ్యక్షురాలు నార్ల విజయలక్ష్మి, హుస్నాబాద్ పట్టణ సంఘం పి ఎస్ టి లు మహిళా పి ఎస్ టి లు యువజన విభాగం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ చేత సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు జర్నలిస్టులు బిఆర్ఎస్ యూత్ నాయకులు కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఆకుల యాదగిరి ఏ డి ఏ రాధిక ఎంపీడీవో శ్రీనివాస్ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎర్రవల్లిలో రేషన్ షాపు ప్రారంభించిన

ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో రేషన్ షాపును ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్,జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,గ్రామ సర్పంచ్ బాగ్యబిక్షపతి, ఎంపిటీసి ధనలక్ష్మి కృష్ణ,పీఏసీఏస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు,నాయకులు వెంకట్ రెడ్డి, పర్శురాం,బాబు,తదితరులున్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (నంబర్ -1 స్కూల్) విద్యార్థులకు లయన్స్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత భాస్కర్ సహకారంతో స్కూల్ బ్యాగులను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు రాజు భాయి తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉపాధ్యాయులు రాంరెడ్డి, శివరాణి,సంతోషి,అనిల్ ఉన్నారు.

గ్రామపంచాయతీలకు అవార్డుల ప్రదానం



నవతెలంగాణ-మర్కుక్ : గ్రామ పంచాయతీలను మోడల్ పంచాయితిగా తీర్చి దిద్దిన ఏకైక సీఎం కేసీఆర్ అని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు గాను 27 సత్తత్ వికాస్ పురస్కార్ అవార్డులను అయా గ్రామాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి పురస్కారాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రం బృందం సభ్యులు మర్కుక్ మండలంలో ప్రతి గ్రామాన్ని సందర్శించి అభివృద్ధిని చూసి ప్రశంసించారన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు అద్భుతంగా ఉన్నాయని కేంద్ర బృంద గుర్తించి అవార్డులను ప్రధానం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా గ్రామాలలోని సర్పంచులు కష్టపడి గ్రామాలను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపారన్నారు. ఇందుకు నిదర్శనం ఈ అవార్డులు రావడమే అన్నారు. తెలంగాణలో అభివృద్ధి అద్భుతంగా జరిగింది కాబట్టే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవార్డులను అందజేశారన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనం రైతు వేదికలు డంపింగ్ యార్డ్ సిసి రోడ్లు నిర్మించి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం యాదవ్, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట రాజమ్మ, ఏపీడి కౌసల్యాదేవి, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో రాజలింగం, ఆయా గ్రామాల సర్పంచులు అచ్చంగారి భాస్కర్, గాజే నర్సింలు, అశోక్,మాధవి రాజిరెడ్డి, లక్ష్మీ రాములు గౌడ్,ఉప్పరి అరుణ నర్సింలు, మంజుల శ్రీరాములు, బాగ్యబిక్షపతి, ప్రసన్న సుధాకర్ రెడ్డి, అప్పాల స్వరూప మల్లేశం,ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి, ఉపసర్పంచులు పద్మానర్సింలు, కనకయ్య, స్వామి, నాయకులు తుమ్మల కనకయ్య,మొర్సు శ్రీనివాస్ రెడ్డి, పాపోల్ల రాజు, గ్రామ కార్యదర్శులు నాయకులు తదితరులున్నారు.



నవతెలంగాణ-ములుగు : మండలంలోని పలు గ్రామాలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పురస్కారము గురువారం రైతు వేదికలో ఏఎంసీ చైర్మన్ జహంగీర్ పిఏసిఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్ రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జూబేర్పాషా ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డిలు అందజేశారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ పురస్కారం నాగిరెడ్డిపల్లి కొత్తూరు బండ మైలారం మామిడియాల అన్న సాగర్ అల్లి నగర్ కొక్కొండ గ్రామాలకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులను పరిగణలోకి తీసుకొని దీని దయాల్ ఉపాధ్యాయ పురస్కారం అందిస్తున్నట్లు వారు తెలిపారు ఈ పురస్కారమందుకున్న సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సంతోషం వ్యక్తం చేశారు ఏఎంసీ చైర్మన్ జాంగిర్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలి అంటే గ్రామ సర్పంచ్ కార్యదర్శులు శ్రమతోనే ఇది సాధ్యమన్నారు ఇకముందు కూడా ఎన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి ఎంపిటిసిలు లింగారెడ్డి మధుసూదన్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్ అంజన్న గౌడ్ సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు

బిజెపి కుట్రలను తిప్పికొట్టాలి

గజ్వేల్ ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని గజ్వేల్ ఆత్మ కమిటీ డివిజన్ అధ్యక్షుడు ఉడెం కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆత్మ కమిటీ చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడీలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తుందని ఆయన విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బిజెపి అధికార దాహంతో ఉందని కానీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రం అందులో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో ముందుకు వెళ్తున్నామన్నారు. గజ్వేల్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ఆయన చెప్పారు. వ్యవసాయ రంగంను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించడం లేదని ఆయన విమర్శించారు. రైతు సంక్షేమాన్ని రైతుకు రావలసిన రుణాలు పెట్టుబడి కేంద్ర ప్రభుత్వం అందించడం లేదని ఆయన విమర్శించారు. కేవలం ప్రభుత్వాలు కూలగొట్టడం పనిగా పెట్టుకుందని ఆయన పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట చేసింది రైతు బంధువు, రైతు బీమా, రైతు పట్టుబడి తదితర వాటిని అందిస్తుందన్నారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి కేంద్ర ప్రభుత్వం కేవలం ఇతర రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం వచ్చేలా ఇతర ప్రభుత్వం కూల్చుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మరో 20 ఏళ్ల పాటు బి ఆర్ ఎస్ పార్టీ అధికారం ఉంటుందని బిజెపి నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, పులి బాలచంద్రం, జనార్దన్ రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో చిరుధాన్యాలపై అవగాహన

నవ తెలంగాణ రాయపోల్

గర్భిణీ,బాలింత మహిళల ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతో మేలని, సమతుల పౌష్టికాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలోని రామారం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో చిరుధాన్యాలు, కిచెన్ గార్డెన్ పై గర్భిణీ, బాలింత మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామూలు మహిళల కంటే గర్భిణి, బాలింత మహిళలకు సమతుల పౌష్టికాహారం అవసరమని అందుకోసమే ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో పాలు, గుడ్లు, మాంసాకృతులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పు వంటి సమతుల పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా వైద్యుల సూచన మేరకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ మహిళలు తీసుకున్నట్లయితే పండంటి బిడ్డకు జన్మనిస్తారన్నారు. అలాగే ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు, బాలింతలు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారాన్ని అందిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, కావున అంగన్వాడి కేంద్రాలను గర్భిణీ, బాలింత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పున్నమ్మ, సరస్వతి, ఆయామ్మ రేణుక, గర్భిణీ బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భయంతోనే బీఆర్ఎస్ ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-బెజ్జంకి

సీట్ దర్యాప్తుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరవుతున్న దృష్ట్యా ధర్నాలకు పిలుపునిస్తారనే భయంతోనే ప్రభుత్వం కాంగ్రెస్ శ్రేణులను ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ అసహనం వ్యక్తం చేశారు.గురువారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలిస్ స్టేషనుకు తరలించారు.

ఆయిల్ పామ్ సాగుతో నిరంతరంగా ఆదాయం

జిల్లా వ్యవసాయ అధికారి కేశవ శివప్రసాద్

నవతెలంగాణ- జగదేవపూర్

రైతులు ప్రత్యామ్నాయ పంట గా ఆయిల్ ఫామ్ సాగును ఎంచుకొని లాభాల బాట పట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సూచించారు. జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గురువారం కొత్తగా నాటిన పది ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటి యాజమాన్య పద్ధతులు, వినియోగం గురించి రైతులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతలు మండల వ్యాప్తంగా 425 ఎకరాలలో పంటను సాగు చేస్తున్నట్లు తెలిపారు. సాం ప్రదాయక నూనె గింజల పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ పంట ఐదు నుండి ఆరు రెట్ల ఆయిల్ దిగుబడి ను ఇస్తుందని, నాటిన నాలుగో సంవత్సరం నుంచి కాపు మొదలై 30 సంవత్సరముల వరకు నిరంతర దిగుబడితో ఆదాయం పొందవచ్చుని, తెగుళ్ల చీడపీడలు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పాములో చాలా తక్కువ అన్నారు.ఈ పంట తుఫాను మరియు వడగండ్ల వానలు మొదలగు ప్రకృతి వైపరీత్యములను సమర్థవంతంగా తట్టుకుంటుందని తెలిపారు. మగ , ఆడ గెలలను మూడు సంవత్సరాల లో తొలగించాలని ఎప్పటికప్పుడు వ్యవసాయ, ఉద్యాన శాఖ మరియు ఆయిల్ ఫెడ్ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఇటిక్యాల క్లస్టర్ ఏఈఓ ఖలీల్, రైతులు శ్రీ కొత్త లక్ష్మారెడ్డి, శ్రీ ప్రతాపరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను తీవ్రంగా కండిస్తున్నా : అజ్జు యాదవ్

నవతెలంగాణ - చిన్నకోడూరు

టీ ఎస్ పి ఎస్ సి పేపర్ లీకేజి లో జరిగిన అవినీతిపై ఆధారాలు సమర్పించాలని పిలిచిన సీట్ అధికారుల వద్దకు టి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి తోడుగా వెళ్లే కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ఏంటి అని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత కోసం అధికార పార్టీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరు ఢిల్లీకి పోవచ్చు కానీ మా నాయకుడు రేవంత్ రెడ్డి వెంట మమ్మల్ని వెళ్లకుండా గృహనిర్బంధం చేయటం, ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లకు తరలించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అరెస్టు చేయాల్సింది మా కాంగ్రెస్ నేతల్ని కాదు, టీ ఎస్ పి ఎస్ సి నుండి పేపర్లు లీక్ చేసిన వారిని అందుకు సహకరించిన వారినని అన్నారు. నిరుద్యోగులకు భరోసా కలిగించి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. టీ ఎస్ పి ఎస్ సి పేపర్ లీక్ విషయంలో అసలైన నిందితులను వదిలేసి ప్రతిపక్షాల మీద పడడం సరి కాదని అన్నారు. తెలంగాణ నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. 30 లక్షల నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఇంటర్ పరీక్షలకు 25 మంది గైర్హాజరు

నవ తెలంగాణ-దుబ్బాక


దుబ్బాక పట్టణ కేంద్రంలోని వాగ్దేవి,ఎస్ఆర్,ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో 25 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.గురువారం జరిగిన మ్యాథ్స్-1బి,జువాలజీ-1,హిస్టరీ-1, ఒకేషనల్ పరీక్షల్ని 471 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25 మంది గైర్హాజరయ్యారు.

రంజాన్ సందర్భంగా దర్గాలో పరిసరాల శుభ్రత

నవ తెలంగాణ - సిద్దిపేట

35వ వార్డులోని దర్గా లో రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మున్సిపల్ సిబ్బంది తో క్లీన్ చేయించడం జరిగిందని వార్డు కౌన్సిలర్ భూంపల్లి శ్రీ లత శ్రీ హరి తెలిపారు. రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనదని, దర్గాలో చెత్తాచెదారం లేకుండా క్లీన్ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

7
నవతెలంగాణ
సంగారెడ్డి
శుక్రవారం 24 మార్చి 2023



రామాలయానికి రూ.2 లక్షల విరాళం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని మంగంపేటలో గల సీతారామ చంద్రస్వామి దేవాలయానికి బీఆర్ఎస్ నేత, చిట్కుల్ గ్రామపంచాయతీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ గురువారం రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందజే శారు. ఈ మేరకు సీతరామచంద్ర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను దేవస్థానం కమిటీ చైర్మన్ గణేష్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మహేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కమిటీ ప్రతినిధులు నాయకులు నీలం మధు ముదిరాజ్‌ను కలిసి స్వయంగా అందజేశారు. విరాళాన్ని ఆయన అందించడం పట్ల మంగంపేట వాసులు, ఆలయ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ గణేష్ ముదిరాజ్,వైస్ చైర్మన్ మహేందర్, కార్యదర్శి రామ్మూర్తి వంజరి సత్యనారాయణ, రూపేరావు శ్రీనివాస్.ఎం రఘు, కుమ్మరి రాములు, ఆంజనేయులు, కట్ట రాజు, సిహెచ్ బిక్షపతి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సతత్ వికాస్ పురస్కార్ అవార్డులు అందజేత

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల కేంద్రంలోని రైతు వేదికలో దీన దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ రాజ్ 'సతత్ వికాస్ పురస్కర్' అవార్డులు, మెమెంటోలను సర్పంచులు, ఎంపీటీసీలకు, కార్యదర్శులకు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గురువారం అందజేశారు. అలాగే వారిని శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పత్రి కృష్ణవేణి. జెడ్పిటిసి పత్రి అపర్ణ. ఎం పి ఓయూసుబ్. మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అశోక్ గౌడ్. బీరస్ పార్టీ నాయకులు బస్వరాజ్. చంద్రశేఖర్. మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

మీసేవా కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-మనూర్

మండల కేంద్రమైన మనూర్‌లో ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాన్ని ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న మీ సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, విఠల్‌రావు పాటిల్, సర్పంచ్ శివాజీ రావ్, మీ సేవా నిర్వహకులు రాజు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలించిన డీ.ఈ

నవతెలంగాణ-న్యాల్‌కల్

గంగ్వార్ గ్రామంలో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను పంచాయతీరాజ్ డిఈ ప్రవీణ్ కుమార్ గురువారం గంగ్వార్ సర్పంచ్ జయశ్రీ నిరంజన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. గంగ్వార్ గ్రామపంచాయతీలో సిసి రోడ్డుఅభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. కాగా ఎస్డిఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గతంలో రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడేవారని.. ఈ రోడ్డు పూర్తైతే ఆ సమస్య తీరుతుందన్నారు. గ్రామస్తుల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు

నవతెలంగాణ- సదాశివపేట

శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని సదాశివపేట పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ రామ కళా మందిరంలో పంచాంగ శ్రవణము మరియు సదాశివపేట పట్టణంలో గల బ్రాహ్మణ, జంగమ అర్చక పురోహితుల సన్మాన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రుక్మాబట్ల నరసింహ రామ శర్మ పంచాంగ శ్రవణము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్ చైర్మన్ చింతాగోపాల్, కౌన్సిలర్స్ పిల్లోడి విశ్వనాథం, విద్యాసాగర్ , నాయకులు నల్ల సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మార్కెట్ యార్డులో రూ.5 భోజన వసతి కల్పించాలి

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మార్కెట్ యార్డులో ఐదు రూపాయల భోజనం వసతి కల్పించాలని వ్యవసాయ అధికారికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ప్రతీ బుధవారం ఈ వ్యవసాయ మార్కెట్ యార్డుకు వందలాది మంది రైతులు తమ పంటను తీసుకొచ్చి అమ్ముతుంటారని.. ఈ క్రమంలో వారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉండాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో వారు భోజనానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఐదు రూపాయల భోజన వసతి కల్పిస్తే వారికి ఎంతో సాయంగా ఉంటుందన్నారు. గతంలోనే ఇలాంటి డిమాండ్ చేసినప్పటికీ మార్కెట్ కమిటీ గానీ, వ్యవసాయ ఉన్నత అధికారులు కానీ స్పందించలేదని.. ఇప్పటికైనా రైతుల బాధని అర్థం చేసుకుని భోజన వసతిని కల్పించాలన్నారు. టీకేఎంయూ మండలాధ్యక్షులు రమేష్, శంకరప్ప, రాములు, షఫీ హైమద్ పాల్గొన్నారు.

ఆయుష్ ఆధ్వర్యంలో కేసీఆర్ కిట్ పంపిణీ

నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూర కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ఆయుష్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయుష్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ.. విద్యార్థులు మేధాశక్తి పెంచుకోవడానికి ఆరోగ్యంగా ఉండాలంటే.. జావా, రాగి లడ్డులు లాంటి పౌష్టికాహారం తినాలని.. 180 మంది విద్యార్థులకు కేసిఆర్ కిట్ పంపించామన్నారు. అనంతరం ప్రతి విద్యార్థికి రక్తహీనత లోపం రాకుండా ఐరన్ మాత్రలు పంపించినట్టు తెలిపారు.

టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

నవతలెంగాణ-జిన్నారం

టీఎస్పీఎస్సీ బోర్డును సమూలంగా రద్దు చేయాలని జిన్నారం మండల కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి టీఎస్పీఎస్సీ ఆఫీస్ ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు ప్రయత్నించిన జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి బృందంతో కూడిన కాంగ్రెస్ శ్రేణులను గురువారం ముందస్తుగా జిన్నారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వడ్డే కృష్ణ, జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్,సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, అది మల్లేష్, శంకరయ్య, గోపాల్‌రెడ్డి, నరేందర్, నరేష్ సంజీవ, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్ర గోడా పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-ఝరాసంగం

జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కే చంద్రన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ 'జన చైతన్య యాత్ర' గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, మానెప్ప, లక్ష్మప్ప, బాల్రాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

14 గ్రామాలకు సతత్ వికాస్ పురస్కార్ అవార్డులు

నవతెలంగాణ-ఝరాసంగం

దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాది కా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా 'దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్' 'సతత్ వికాస్ పురస్కార్' అవార్డులకు మండలంలోని 14 గ్రామాలు ఎంపిక అయినట్లు మండల పంచాయతీ అధికారి లక్ష్మణ్ పేర్కొన్నారు. గత రెండు నెలల క్రితం 33 గ్రామపంచాయతీల్లో గ్రామీణ అభి వృద్ధి పై 9 రకాల థీమ్స్ పై ప్రభుత్వానికి రిపోర్ట్ చేయడం జరిగిం దన్నారు. ఇందులో భాగంగానే మండలంలోని బొప్పన్పల్లి, మేదపల్లి, గంగాపూర్, కిష్టాపూర్, సిద్దాపూర్ ప్యారవరం, జీర్లపల్లి, ఎల్గోయి, బర్దిపూర్, ఝరాసంగం, జోనేగావ్, చీలేపల్లి, బిడకన్నే, తుమ్మన్‌పల్లి గ్రామపంచాయతీలు ఎంపికయ్యాయన్నారు. వీటిని నేడు(శుక్రవారం) జహీరాబాద్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-కంగ్టి

టీఎస్పీఎస్సీలోలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ.. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లకుండా కాంగ్రెస్ మండల నాయకులను ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సంధర్భంగా మాజీ జడ్పిటీసి సర్దార్, నాయకులు కుర్తె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగే అవినీతిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే న్యాయపోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో చందర్ రెడ్డి, మహిపతి, మొగులప్ప, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మజ్దూర్- కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో తలపెట్టిన మజ్దూర్ -కిసాన్ సంఘర్ష్ ర్యాలీ ని జయప్రదం చేయాలని మండల పరిధిలోని గంగారంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ ఎస్. బాబురావు మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులను, రైతులను దోపిడీ చేస్తూ.. అదానీ, అంబానీ వంటి కుబేరులకు 'అమృతకాల్' భరోసా కల్పిస్తున్నదని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో కార్మికులు, ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున గళం వినిపించడానికి.. ఛలో ఢిల్లీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు రామచందర్, అనిల్, సత్తయ్య, దయాకర్, అశోక్, శ్రీనివాస్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు ఆటవస్తులు పంపిణీ

నవతెలంగాణ-హత్నూర

బడంపేట గ్రామంలో గల అంగన్వాడీ పిల్లలకు యక్షి సంస్థ సహకారంతో సత్యశోధన యువజన సంఘం ఆధ్వర్యంలో ఆట వస్తువులు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్టు సర్పంచ్ శ్వేత తెలిపారు. సామాజిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు మెటీరియల్ పంపించడం పట్ల యక్షి స్వచ్ఛంద సంస్థను అభినందించారు. అంగన్వాడి టీచర్ చామంతి, కూడలి మేనేజర్ వీరేశం, సత్యశోధన యువజన సంఘం సభ్యులు ప్రశాంత్, విక్రమ్, అంగన్వాడి పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంట నష్టం వివరాలను సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



అకాల వర్షాలతో జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వ్యవసాయ, ఉద్యాన, విద్య గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో జిల్లాలో జరిగిన పంట నష్టంకు సంబంధించి వెంటనే గ్రామం, మండలం వారిగా టీం లను ఏర్పాటు చేసి రైతు వారి పంట నష్టం వివరాలను సిద్ధం చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిలాలో ఏ పంటలకు నష్టం వాటిల్లింది, ఎంతమంది రైతులు, ఎన్ని ఎకరాలలో నష్టం జరిగింది అన్న వివరాలను ఆరా తీసారు. జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఆయా అనుబంధ శాఖల అధికారులందరి సమన్వయంతో పరీక్షలు పకడ్బందీగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారి రాజేష్‌కు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వ రాదని స్పష్టం చేశారు. నిబంధనలు, సూచనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఇంటర్, డిగ్రీ పరీక్షలలోను ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా జరిగేలా ఆయా అధికారులు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. లేబర్ మొబలైజేషన్ 50 శాతాన్ని దాటాలన్నారు. గ్రామపంచాయతీ, మండలం వారిగా లక్ష్యాలను నిర్దేశించుకుని కూలీల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. ఉపాధి హామీలో చేపట్టిన సిసి రోడ్డు పనులు వేగవంతం చేయాలని, బీటీ రెన్యువల్స్, ఎస్డిఎఫ్ లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ ఇంజనీర్లకు సూచించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో అయిన పనులకు వెంటనే ఎఫ్‌టిఓలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, విద్య, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీరాజ్,ఆర్అండ్‌బి, తదితర శాఖలఅధికారులు పాల్గొన్నారు.

ఈనెల 31లోగా రుణ లక్ష్యాలను సాధించాలి..

బ్యాంకర్లు ఈనెల 31 లోగా రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని, వివిధ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంలో చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బ్యాంకర్లకు సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమన్వయ కమిటీ(స్పెషల్ డి సి సి) సమావేశం జరిగింది. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలలో శాఖల వారీగా లక్ష్యాల పురోగతి, పెండింగ్,యూనిట్ల గ్రౌండింగ్ తదితరాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ల ద్వారా వివిధ పథకాలలో అందిస్తున్న యూనిట్లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా వేగవంతంగా గ్రౌండింగ్ చేయాలని, మార్చి 31 లోగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పిఎంఈజీపి, పిఎంఎఫ్ ఎంఈ ఈ నెలాఖరులోపు వంద శాతం గ్రౌండింగ్ పూర్తి కావాలని సంబంధిత అధికారులు, బ్యాంకర్లకు ఆదేశిం చారు. అధికారులు బ్యాంకర్లు సమన్వయ సహకారాలతో జిల్లా రుణ లక్ష్యాలు సాధించాలని కోరారు.ఈ ఆర్థిక సంవత్సరం పంట రుణాల లక్ష్యం రూ.2450 కోట్లు కాగా మార్చి,20 నాటికి రూ.2482.75 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. ఖరీఫ్ లక్ష్యం రూ. 1473 కోట్లు కాగా రూ.1392.76కోట్లు రుణాలు ఇచ్చామని,రబీ రుణ లక్ష్యం.రూ. 976.99 కోట్లు కాగా రూ.1089.99 కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు.డీఆర్డిఏ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రూ.840 కోట్ల రుణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ. 857 కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడిం చారు. లక్ష్యాన్ని మించి పంట రుణాలు, స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రుణాలు అందించినందుకు బ్యాం కర్లను, సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అభినంది ంచారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి ,లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ గోపాల్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులే బాలకార్మికులై..

నవతెలంగాణ-వట్‌పల్లి

బాల కార్మిక వ్యవస్థ తప్పు అని.. పిల్లలతో ఎవరూ కూడా పనులు చేయించొద్దని చెప్పాల్సిన ఉపాధ్యాయులే పాఠశాల విద్యార్థులతో బెంచీలు మోయించారు. వుడ్ వర్కర్ దుకాణం నుంచి పాఠశాల వరకు విద్యార్థులే బెంచీ లను మోసుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులతో నిర్లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం గురువారం బెంచీలను మోయించింది. తరగతి గదిలో కూర్చోవాల్సిన విద్యార్థులు ఎండలో బెంచీలను మోయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత ఉపాధ్యాయ సిబ్బందిపై, ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండల విద్యాధికారిగా నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతన్నాయని ఆరోపించారు. కొన్ని పాఠశాలలో విద్యార్థులే స్వీపర్లుగా.. మరికొన్ని పాఠశాలలో బాత్రూములలో వాష్ పనులు కూడా చేయిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా మండల విద్యాధికారి నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతు న్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వెంటనే ఎంఈఓను ఇక్కడి నుంచి వేరొచోటుకు మార్చాలని కోరుతున్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన త్రిష దామోదర్

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మల్లికార్జునపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశం కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ కూతురు త్రిష దామోదర్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. నిండునూరేళ్లు చల్లంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ మనోహర్, మునిపల్లి మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకుడు రేగోటి నరేష్, ఉపసర్పంచ్ విఠల్‌రెడ్డి, నాయకులు రఫియోద్దీన్, మహేష్ కురుమ, బిచ్చన్నబాల్‌రాజ్, ఖలీం పాషా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మన జీవితాల్లో ప్రతీ చోటా కృత్రిమ మేధ..

నవతెలంగాణ-పటాన్‌చెరు

కృత్రిమ మేధ (ఏఐ) అనేది మన జీవితాల్లో ప్రతిచోటా ఉందని, ఈ- మెయిల్స్ చదవడం నుంచి వాహనాన్ని ఎటుగా నడపాలో సూచించే రోజువారీ కార్యకలాపాల వరకు ప్రతిదీ ఏఐతో ముడిపడి ఉందని కోల్ కత్తా లోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ అన్సుమన్ బెనర్జీ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ లోని, గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమైన 'కృత్రిమ మేధ, దాని వినియోగం' అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'మోడరన్ ఏఐ మీట్స్ క్లాసికల్ ఏఐ' అనే అంశంపై ఆయన కీలకోపన్యాసం చేశారు. కృత్రిమ మేధను సరైన దిశలో వినియోగించుకోవాలని, మనకు సహాయపడేలా జాగ్రత్త వహించాలని సూచించారు. కోలకత్తాలోని టీసీఎస్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్లో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ హిమాద్రి శేఖర్ పాల్ రోబోటిక్స్ పై ప్రసంగించారు. ఐఐటీ గౌహతికి చెందిన డాక్టర్ మనీష్ కుమార్ రక్షణ రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రసంగించారు. తొలుత, సభాధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేషా మాట్లాడుతూ, కృత్రిమ మేధ అనేది అంతర్ విభాగ అంశమని, ఈ వర్క్ షాప్‌లో చురుకుగా పాల్గొని, దానిపై మంచి అవగాహనను ఏర్పరచుకోవాలని. విద్యార్థులకు సూచించారు. కార్యక్రమ నిర్వాహకుడు, గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మోతహర్ రెజా తన ప్రారంభోపన్యాసంలో గణిత శాస్త్ర విభాగం, అది నిర్వహిస్తున్న కార్యకలాపాలను వివరించగా, సమన్వయ కర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె. కృష్ణ వందన సమర్పణ చేశారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ ప్రారంభం గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆధ్వర్యంలో 'అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్' (ఏ.ఎస్ఎంఈ) విద్యార్థుల విభాగాన్ని శుక్రవారం అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్, విద్యార్థి విభాగం సలహాదారు డాక్టర్ వి.జీవన్, ఏఎస్ఎంఈ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వరుణ్ పర్మార్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గీతమ్ లో కంటి పరీక్ష శిబిరం..

ఎక్కువ మంది విద్యార్థులు మొబైల్ విరివిగా చూడడం, అల్ట్రావెలైట్ కిరణాలకు గురికావడం, ధూమపానం వంటివి క్రమంగా కళ్లపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సహకారంతో శుక్రవారం హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించి, తగు నివారణా సూచనలు చేశారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని, తమ కళ్లను పరీక్షించుకున్నారు.

ఆత్మీయ సమావేశాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-రామచంద్రాపురం

ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సమావేశాలను జయప్రదం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులోని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడి వలె పని చేయాలని కోరారు. గత 9 ఏళ్లుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు గడపగడపకు వివరించాలని కోరారు. ఓట్లు అడిగే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని విమర్శించారు. తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తరువాత ఏమి చేశామో ప్రజలకు తెలియ చెప్పాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పార్టీ కోసం పనిచేయాలని, యువసేనల పేరిట రాజకీయాలు చేస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏప్రిల్ 9వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు తెల్లాపూర్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డు నుండి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నిరంతర అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

నవతెలంగాణ-జిన్నారం



నిరంతర అభివృద్ధి, సంక్షేమాలే తమ లక్ష్యమని పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గడ్డపోతారంలో గురువారం హెరిటో సంస్థ సౌజన్యంతో రూ.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన గ్రామపం చాయతీ భవనం, రూ.40 లక్షలతో నిర్మించనున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ పనులకు సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ పలువురు స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం న్యూ ల్యాండ్ పరిశ్రమ సౌజన్యంతో రూ.21 లక్షల వ్యయంతో గ్రామ అవసరాల కోసం కొనుగోలు చేసిన నూతన అంబులెన్స్‌ను పరిశ్రమల ప్రతినిధులు స్థానిక పంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తదనంతరం గ్రామాల రూప రేఖలను సమూలంగా మార్చిన మహెూన్నత నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు ఆయా గ్రామాల పరిధిలోని పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో పెద్ద ఎత్తున మౌలిక వసతులు సమకూరుస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమల యాజమాన్యం భాగస్వామ్యులవ్వడం అభినందనీయమన్నారు. గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి మాట్లాడుతూ.. అభివృద్ధి పనులకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి, అభివృద్ధిలో భాగసామ్యులైన పరిశ్రమల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పులిగిల్ల ప్రకాశం చారి,రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, జిన్నారం మండల ఇండస్ట్రీ అసోసియేషన్ చైర్మన్ మూర్తి, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధి హెచ్ఆర్ రవి, ఎంపిటిసిలు జనాబాయి, వార్డ్ మెంబర్లు,శ్రీనివాస్, భరత్, వీరేశం, నారబోయిన కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నాయికోటి రాజేష్, భీమ్రావు, సత్యనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరపాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, కొండాపూర్

పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరపాలినీ అభ్యర్థులకు న్యాయం చేయాలని.. దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ సెంటర్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. గ్రూప్ వన్ ఇతర పోటీ పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల లీకేజీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం జరిగేలా రద్దయిన పోటీ పరీక్షలను మరింత పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. నిరుద్యోగులకు నష్టం కలగకుండా ప్రభుత్వమే ఉచితంగా కోచింగ్ సెంటర్లు నిర్వహించి అవసరమైన మెటీరియల్‌ను కూడా సరఫరా చేయాలని కోరారు.లీకేజీకి పాల్పడిన వ్యక్తులు, నిందితులపై శాఖా పరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు జి. సాయిలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.యాదగిరి నాయకులు అశోక్, ప్రవీణ్, దత్తు, దాసు తదితరులు పాల్గొన్నారు.

కండ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన..

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, హ్యాకింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కొండాపూర్ మండల కేంద్రంలో కండ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాజయ్య మాట్లాడుతూ.. అన్నారు. తెలంగాణలో అన్ని రకాల పోటీ పరీక్షలు నిర్వహించే టీఎస్‌పీఎస్సీ సర్వర్లను హ్యాక్‌చేసి ప్రశ్నాపత్రాలు లీక్ చేయడంతో.. తెలంగాణ నిరుద్యోగ సమాజం తమ భవిష్యత్‌పై ఆశలు వదులుకునే దుసితి నెలకొందన్నారు. ఈ మొత్తం ఉదంతంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. దీనంతటికీ భాధ్యత వహిస్తూ టీఎస్ పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రామ్ చందర్, బాబురావు, పార్టీ శ్రేణులు సత్తయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న సీపీఐ ఉమ్మడి జిల్లా సదస్సు

నవతెలంగాణ-సంగారెడ్డి



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 28న సీపీఐ ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ తెలిపారు. సంగారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ అధ్యక్షతన గురువారం పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ హాజరై మాట్లాడారు. అధికారంలోకి రాకముందు నిరుద్యోగ యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పిన మోడీ సర్కార్.. ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కార్పొరేట్ వ్యక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరం చేస్తున్నారని మండిపడ్డారు. కులాలు, మతాల మధ్య చిచ్చులు పెట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 28న ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి ప్రకాష్ రావు, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, మెదక్ జిల్లా కార్యదర్శి టీ ఎం.కాలేక్, ఎంఎ రెహమాన్, ఏం. తాజుద్దీన్, మెహబూబ్ ఖాన్, ఎస్.ఆనంద, వజీర్ బేగ్, ఆర్. లక్ష్మి, వినోద, సంజీవరెడ్డి, ముస్తఫా, ముంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్షం, చిరుధాన్యాల పై అవగాహన

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మండల కేంద్రంలో వెలుగు గ్రామ సమైక్య సంఘం భవనంలో అంగన్వాడీ టీచర్స్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పక్షము కార్యక్రమంలో మహిళలతో ప్రతిజ్ఞ చేయించి, చిరు దాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు చిరు ధాన్యాలను వాడాలని.. దాని ద్వారా ఆరోగ్యం దృడంగా ఉంటుందని తెలిపారు. వార్డు సభ్యురాలు లలిత, మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్, సీసీ వరాలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భేల్‌లో క్రేన్ మీదపడి కార్మికుడి మృతి

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురంలోని భేల్ కంపెనీలో పనిచేస్తున్న ఓ కాంట్రాక్టు కార్మికుడిపై క్రేన్ పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. దూల్పేట ప్రాంతానికి చెందిన మధు (35) బతుకుతెరువు కోసం ఇటీవలే భేల్ కంపెనీలో కాంట్రాక్టు లేబర్‌గా చేరాడు. అయితే గురువారం మధ్యాహ్నం కంపెనీలో పనిచేసుండగా.. 30 అడుగుల మీద నుంచి భారీ క్రేన్ ఊడిపడి.. మధుపై పడింది. దీంతో అతని తలకు తీవ్ర గాయాలు కాగా.. వెంటనే అధికారులు అతనిని భేల్ జనరల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు అక్కడికి చేరుకొని కార్మికుడికి న్యాయం జరగాలని కోరారు. ఇదిలా ఉండగా భేల్ కంపెనీలో ఇటీవల భద్రత ప్రమాణాలు సరిగ్గా పాటించక పోవడం మూలంగా తరచూ ప్రమాదాల చోటు చేసుకుంటున్నాయని పలువురు ఆరోపించారు. మృతుడు మధుకు భార్య, కూతురు ఉన్నారు. భేల్ యాజమాన్యం మృతిని కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు, కార్మికులు కోరారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వేస్తున్న సీఎం

నవతెలంగాణ - గజ్వేల్

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమంత్రి కేసీఆర్ శాశ్వత పునాది వేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలం అమ్మది పూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజల్ని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం లక్ష్యంతో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రూ.10 లక్షలతో గ్రంథాలయ భవనం, మరో రూ.10 లక్షలతో కూరగాయల మార్కెట్ రూ.50 లక్షలతో ఐస్ మేకింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతుబంధు మండలాధ్యక్షుడు మద్దిరాజిరెడ్డి, ఫాక్స్ మాజీ చైర్మన్ వెంకట నరసింహారెడ్డి, ఫాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, నాంపల్లి, మత్స్య సొసైటీ చైర్మన్ నర్సింహులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామా గౌడ్, బాలయ్య, వడ్ల నరేష్, రాములు గౌడ్, సత్య గౌడ్, ధర్మారెడ్డి, సంపత్ రెడ్డి, మల్లేశం గౌడ్, లచ్చిరెడ్డి, నరసింహులు గౌడ్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-దుబ్బాక

డోర్ టు డోర్ చెత్త సేకరణ, తడి చెత్తతో వర్మి కంపోస్ట్, పొడిచెత్తతో కళాకృతుల తయారీ, స్వయం సహాయక, చిన్న తరహా, వ్యక్తిగత విభాగాల్లో కృషి చేస్తున్న మహిళలు "ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023"అవార్డులకు గాను దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వారికి జూన్ 5 న 'పర్యావరణ దినోత్సవ' వేడుకల్లో భాగంగా ఈ అవార్డులను అందజేస్తామన్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన వారు ఈనెల 28 లోగా దుబ్బాక పురపాలక సంఘ కార్యాలయంలో అందజేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

నిరుద్యోగులపై కపట ప్రేమ

నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఉద్యోగమే లక్ష్యంగా ఎంతో కష్టపడి చదువుకున్న నిరుద్యోగుల ఆశలు నిరాశలయ్యాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులపై నోటిఫికేషన్ల పేరుతో కపట ప్రేమను నటిస్తోందని, తాజాగా టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో బాధ్యులను కఠినంగా శిక్షించాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎలూరి కమలాకర్ అన్నారు. హైదరాబాద్లో సిట్ ఆఫీస్ ముట్టడికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు బయలుదేరిన అక్కలపేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులను పోలీసులు గురువారం ఉదయం ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలో గురువారం ఎలూరి కమలాకర్ మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ చేసిన తప్పుకు 20 లక్షల మంది విద్యార్థుల భవిష్త్ అయోమయంలో పడేసి ,వారితో చెలగాటం ఆడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 9 ఏళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూని చేస్తూ పరిపాలన సాగిస్తుందని మండిపడ్డారు. పేపర్ లీకేజీపై మంత్రి కేటీఆర్ వాక్యాలు అర్థరహితంగా ఉన్నాయని, వెంటనే మంత్రి కేటీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 30 లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు.టీఎస్పీఎస్సీలో పేపర్ లీకేజ్ కేటీఆర్ కనుసైగలోనే జరిగిందని నినాదించారు. సీనియర్ నాయకుడు అక్కపల్లి బాలనర్సా గౌడ్, బోయిని పర్శా రాములు, పోతారెడ్డిపేట్ గ్రామా అధ్యక్షుడు మ్యాదరి కిషోర్, ద్యావర మహిపాల్ యాదవ్ ఉన్నారు.

ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి

నవ తెలంగాణ కొండపాక

అకాల వర్షం వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.50 వేలు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గురువారం కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విపత్కర కాలంలో రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసలు బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల ఇటువంటి విపత్కర పరిస్థితుల నుండి రైతాంగాన్ని ఆదుకునే అవకాశాన్ని చేజేతుల కోల్పోతున్నామని ఆవేదన చెందారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కురిక్యాల రాములు,గుండ్ల జనార్ధన్,మెరుగు భూమేష్ గౌడ్ కిసాన్ మోర్చా నాయకులు గడ్డమీది రామస్వామి, పరకాల తిరుపతిరెడ్డి,మన్నే శీను,పాలకొల్లు వెంకటరెడ్డి,చల్లారం రమేష్ రెడ్డి, మార్కండి ఎగొండ,గొరారం కృష్ణ ,సురేష్,దిండి నాగరాజు,పంగ నరసింహారెడ్డి, బండిపెల్లి సత్యనారాయణ, నేతి మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య అన్నారు. గురువారం గ్రూప్ వన్ పేపర్ లీకేజీ నిరసనగా టీపీసీసీ ఆదేశాల మేరకు ఉస్మా నియా యూనివర్సిటీ విద్యార్థులు చేపడుతున్న నిరాహార దీక్షకు మద్దతుగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మద్దతుగా వెళ్తున్న సందర్భంగా దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఒయు కు వెళ్తున్న సమయంలో మండల నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. కిసాన్ సెల్ మండ ల అధ్యక్షుడు సిద్ది శ్రీనాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ,దుబ్బాక ఐఎన్టిసి అధ్య క్షుడు చిక్కుడు బాలమల్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,బర్రెంకల స్వామి,రేపాక విష్ణు తదితరులు ఉన్నారు.

ఇంటి పన్నులు తగ్గించండి

జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్

నవతెలంగాణ-చేర్యాల

అధికారపక్షం, ప్రతిపక్షం కాకుండా ప్రజల పక్షాన నిలబడి చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నుల భారాన్ని తగ్గించి పాత పద్ధతిలోనే కొనసాగించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష, జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచిన 12 మంది కౌన్సిలర్లు స్పష్టమైన వైఖరితో దృఢమైన సంకల్పంతో అందరూ ఏకమై చేర్యాల ప్రజల పక్షాన నిలబడి పెంచిన ఇంటి పన్నులను కౌన్సిలర్ల పరిధిలో తీర్మానం చేసి తగ్గించాలని, లేని పక్షంలో ప్రభుత్వాన్ని ఒప్పించైనా జీవో తీసుకొచ్చి పన్నుల భారం నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలకు పెను భారంగా మారిన ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జరిగే పట్టణ బంద్ కు వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేఏసీ కో చైర్మన్ ఆగం రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె



బీరయ్య, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తడక లింగం, టీడీపీ పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షులు బద్దిపడగ నరసింహారెడ్డి, జేఏసీ నాయకులు ఈరి భూమయ్య, రాళ్లబండి నాగరాజు, బండకింది అరుణ్ కుమార్, గూడ రాజిరెడ్డి, బండారి సిద్దులు, ఎండి ఖాజా, పుట్ట రాజు, బోయిని మల్లేశం, కొంపెల్లి శ్రీనివాస్, బండి సుదర్శన్, వెలగల దుర్గయ్య, వెలుగుల నాగరాజు, మంచాల నారాయణ, గూడెపు సుదర్శన్, చింతల బాబు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ తప్పనిసరి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ కొండపాక

పదేళ్ల వ్యవధి దాటిన ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేట్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆధార్ కార్డు అప్డేట్స్ గురించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలను, బ్యాంకు సేవలకు ఆటంకాలు లేకుండా 2015 కంటే ముందు ఆధార్ కార్డు పొంది ఇప్పటివరకు ఒక్కసారి కూడా అప్డేట్ చేసుకోని వారు వెంటనే నవీకరణ చేసుకోవాలని సూచించారు. నేడు అన్ని రంగాల్లో ఆధార్ ను ప్రామాణికంగా గుర్తిస్తూ అడుగుతున్నారని అన్ని ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారులను గుర్తించి ప్రయోజనం కల్పించుటకు, బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, ఉపకార వేతనాలను దరఖాస్తు చేసుకునేందుకు, ఆదాయ పన్ను రిటర్న్ దాఖలు చేసేందుకు ఇలా అన్ని విధాల ఆధార్ కార్డు వల్ల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఆధార్ కార్డు నవీకరణతో పాటు నూతనంగా ఆధార్ కార్డు పొందుటకు గాను ఆధార్ కేంద్రాలుగా కామన్ సర్వీస్ కేంద్రాలతో పాటు 9 బ్యాంకులు , 39 పోస్ట్ ఆఫీస్ , 3 బిఎస్ఎన్ఎల్ కార్యలయం,19 గ్రామ పంచాయతి, ఎంపిడిఒ మరియు తహసీల్దార్ కార్యలయంలో ఏర్పాటు చేసిన సేవలు పొందవచ్చని అదనపు కలెక్టర్ సూచించారు. అప్డేట్ లో సలహాలు, సూచనల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1947 లేదా వెబ్సైట్ %హ్రవశ్రీజూఏబఱఖఱ.అవ్:ఱఱ% మరియు కి మెయిల్ చేసి పరిష్కారం చేసుకోవాలి. సెల్ఫ్ గా పోన్ లో అప్డేట్ కొరకు %హ్జూ://ఎఖఱఱఎష్ఘుఖఱ.బఱఖఱఅ.గ్రశీజ.అఱ% లింక్ తో చేసుకోవచ్చు. జిల్లా ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



వ్యక్తిగతంగా పాన్ కార్డు/రెషన్ కార్డు/ ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/ఎస్ఎస్సి మెమో/ టిసి అడ్రస్ కొరకు కి ఓటర్ ఐడి/ఎలక్ట్రిసిటి బిల్/వాటర్ బిల్/కిసాన్ ఫోటో పాస్ బుక్/పోస్ట ఆఫీస్‌బ్యాంక్ సెవింగ్ బుక్ తో దగ్గరలో ఉన్న సంబంధిత కార్యలయం కి వెళ్ళి అప్డేట్ చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యజిత్, అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, ఈడియం ఆనంద్ కుమార్, %బఱఖఱ% టెక్నికల్ మెనేజర్ వినయ్ , %ఖక్కీణాక్కీర్ం% మేనేజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ఎంపిక ఏకపక్షం



నవతెలంగాణ-మద్దూరు

అవార్డుల ఎంపికలో ఎంపీపీ, ఎంపీడీఓ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడాన్ని విపక్ష సర్పంచులు తప్పుపట్టారు. గురువారం నిర్వహించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం మండల స్థాయి అవార్డుల పురస్కారాల పంపిణీ అభివృద్ధికి విలువ అని, అవార్డులు మాకొద్దని తిరిగి ఇచ్చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం మండలస్థాయి అవార్డు పురస్కారాల ప్రదానోత్సవంలో గొడవ జరిగింది. మండలస్థాయిలో తమ గ్రామాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం అభివృద్ధి జరగని అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల గ్రామాలకు ఫస్ట్, సెకండ్ అవార్డులు ఇచ్చుకున్నారని నిలదీశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శి ఆలేటి రజితయాదగిరి(వల్లంపట్ల సర్పంచ్), బైరాన్‌పల్లి సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవులు మాట్లాడుతూ ఎంపీపీ, ఎంపీడీఓ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన అవార్డులను తిరిగి ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్‌కు శాలువాతో సన్మానించి అవార్డులు, ప్రశంసా పత్రాలను తిరిగి ఇచ్చేశారు. ప్రజా ప్రతినిధులుగా ప్రతిపక్ష నాయకులుగా తమకు అధికారులు ఏ మాత్రం గౌరవం ఇవ్వడం లేదని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధిలో తాము ముందున్నప్పటికీ అధికారులు తమపై వివక్ష చూపుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎంపీపీ కృష్ణారెడ్డి కలగజేసుకొని అభివృద్ధిలో అందరూ సమానమేనని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేయాలని ఎంపీడీవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవార్డుల ఎంపిక విషయంలో ఇలాంటి పొరపాట్లు పునరావతం కాకుండా చూసుకోవాలని ఎంపీడీవోను హెచ్చరించారు. జరిగిన పొరపాట్లకు చింతిస్తున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ - చిన్నకోడూరు

టీఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ్ వ్యవహారంపై సిట్ కమిటీ చేస్తున్న దర్యాప్తునకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరు కావాలని నోటీసులు జారీ చేయగా.. గురువారం రేవంత్ రెడ్డి సిట్ ముందు హాజరవుతున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ కి తరలించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి గణేష్, ఐ ఎన్ టీ యు సి జిల్లా అధ్యక్షులు సుంచ రమేష్, నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, బిసి సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవిలను సాయంత్రం వదిలిపెట్టారు.

ఉద్యమాలకు దిక్సూచి కవులు

నవ తెలంగాణ- గజ్వేల్

సకల జనుల రచయితల సంఘం, టి.పి.టి. యఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో టి.పి.టి.యఫ్ సొసైటీ భవన్ లో ఉగాది కవిసమ్మేళనం ఉగాది రాత్రి 7 గంటలనుండి 10 గంటల వరకు సకల జనుల రచయితల సంఘ అధ్యక్షులు కటుకం రాజయ్య,టి.పి.టి.యఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ సుంచ నరేందర్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. జోన్ కన్వీనర్ సుంచ నరేందర్ మాట్లాడుతూ రెండు దశబ్దాల క్రితం గజ్వేల్ ప్రాంతానికి చెందిన కవులు, కళాకారులు సిద్దిపేట కేంద్రంగా పనిచేసే రచయితల సంఘంలో పనిచేసేవారు, కాని సకల జనుల సమ్మె స్పూర్తి తో గజ్వేల్ ప్రాంతానికి చెందిన కవులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చి ,సకల జనుల రచయితల సంఘం ను ఏర్పాటు చేసి,గజ్వేల్ కేంద్రంగా కార్యక్రమాలను నిర్వహించడం గజ్వేల్ ప్రాంత వాసుల అదృష్టమన్నారు. తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండి మల్లారెడ్డి, ప్రకాష్ రావు, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జోన్ కో కన్వీనర్ జి.విద్యాసాగర్, గజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు.రహీమ్, చంద్రం మరియు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు,పాపిరెడ్డి ,శంకర్ పర్వతం నర్సయ్య, సత్తయ్య, యాదయ్య రాములు, నాయకులు, ఎల్లయ్య, మల్లయ్య, కరుణాకర్, కృష్ణ, భాస్కర్, నాగస్వామి, పాల్గొన్నారు.

గజ్వేల్‌కు అవార్డుల పంట

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలానికి అవార్డులు రావడం అదృష్టమని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు అధికారులను సన్మానించారు. 16 గ్రామాలకు దీన దయాల్ అవార్డులు వచ్చినట్లు వారు తెలిపారు. ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, సర్పంచ్లు ఎంపీటీసీ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలు

నవతెలంగాణ వర్గల్

చౌదర్ పల్లి గ్రామంలో క్షేత్ర స్థాయిలో ఆయిల్ పామ్ సాగును జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆయిల్ పామ్ సాగులో మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు, మొక్క జొన్న, అపరాలు, ఆకుకూ రలు వంటి పంటలు సాగు చేసుకోవచ్చని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, సాగు సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. జెడ్పిటిసి బాలమల్లు యాదవ్, రైతు బాల్ రెడ్డి, ఏఈఓ భారతి, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పేదలకు వరం

నవతెలంగాణ మద్దూరు: కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు ఒక వరమని రేబర్తి సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ అన్నారు. కంటి వెలుగు పేదలకు వరమన్నారు రేబర్తి గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారని ఆమె తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.